దోఁడయినాగ నొప్పటయి తోఁచువెలుఁగుకలంగకుండ నా
వేఁడినచూచెదేవి యటు విశ్వముజూడఁగవచ్చు సూఫిగన్. 205

చం. మనసునశక్తియున్నదది మాయనుకూడివికల్పభావసం
జనిత వికారవీచికల సాగును దానినిబట్టి మంచిసా
ధన నదియైన మార్గమునఁ దప్పయునిల్పి యనల్పకల్పనా
ధ్వనిక విచిత్రదృశ్యములు తోఁపఁగఁ బట్టఁగవచ్చునిచ్చలున్. 206

ఉ. ఊహాలకందరానిది సముజ్జ్వలమైనది బ్రహ్మతత్త్వము
త్సాహనమగ్నశంబును ప్రశాంతమునైనతితీక్షచేత సం
దేహము బాసినేవనెడు దీక్షచరాచరమందుజేర్చి వ్యా
మోహముమాని చూచునెడ ముందరఁగాంతువు విశ్వరూపమున్.

ఉ. ఈసముపార్జితంబయిన దీక్షాపరితేజము భూమినింపకై
చేసి ప్రశంసపాత్రముగఁ జేరుచునున్నది స్వర్గమందిరా
వాసముదాఁక నావెలుఁగు వాసనలెల్లనెలార్చి జీవితా
భాసమునందు నేననెడు భావము నిష్ఠముజేయుమెంతయున్. 208

ఉ. ప్రాణమువంచి యుంచి యెముపీరపవర్లఁ దిగజార్చిప్రాజులో
మేనుకదిర్చి దీక్షను విసూళితిలోచనుఁడై సమాధి వి
జ్ఞానముగన్నయోగి తనకన్న మహాత్తరమైనదేదియున్
గానఁడు తన్నుగాంచినను కాంచనమైనతెఱంగు ప్రాజ్ఞుఁడై. 209

ఉ. ఈగతియోగమార్గములఁ నెంతయునేర్చి పరాత్మకాత్మకున్
యోగవియోగమానముల మార్గములందుఁ బోయి వానిలో
దాఁగినమర్మముల్ తెలిసి నిక్కముగన్నుగనన్న సర్గముల్
లాగిదిగన్ గతాగతముల్ భగవంతుని జూడనయ్యెడున్. 210

—• ఏ ప్స్రి హా. •—

ఉ. ఏమిటి మత్తు నాకు నిది యేమిటిమార్పు నిశాంగనాతమో
ధామము వీడి యూషప్రణయ షష్ఠ్యపరిభ్రాతశరాన నన్ను నా
ప్రేమ కవాటముల్ తెరచి విహ్వలఁజేసి రసానుభూతి న
య్యోమయి కానఁబెట్టి నిది యూహాలకందునె యెన్నినేర్చినన్.

ఉ. ఏమిటి చిమ్మచీఁకటది యేమిటివెల్గు వియత్తునీజల
శ్యామలమైన మబ్బుతెర చాటునమింటిబయల్లమధ్యసౌ
దామినులన్ బ్రదీప్తమగుధామములన్ విహారించు నాజన
స్తోమము లేమిటో యదియొసుమ్ము యదార్థజగంబు జీవికిన్. 211

చ. సమిధోరాత్రి యీపగలదేమిటి మించును మేఘపంక్తి తా
దామినులందు నిప్పులు ముదావహమైన ప్రభాతవాతసం
తానము మైనసృష్టి మరిపాద నెఱుంగఁగరాదు దీనిలో
ఎని రహస్యమున్నదో యదే కలదై వడి జాడ నయ్యెడున్. 212

చ. సూన్యము పంచభూతములఁ జూపుము పన్నది దీనియందె నా
మాన్యముగా జరామరణమార్గము లన్నియు గల్గుచున్నవి
సూన్యము గొప్పశక్తులఁ బోటు నిజంబుగ దీనియందు న
స్తన్యముగాఁగన్న నీశ్వరుని రూపుగమున్న దెఱంగు నీవుగన్. 213

చ. మేను సమాధిలో నిడి నిమీలితలోచనుఁడై వినూతక
చ్చాసలమున్ ప్రశాంత మమృతాయుతమైనది తీక్షణయోగికా
నాప మనోనివేదనము నాల్గిట నుస్వప్రభయందు చీఁకటుల్
కానఁగరావు ఆతెరవు గాంచియు గాంచుము నిన్ను నీశ్వరున్. 214

శా. ఏదో పెద్దనిగూఢమైన నిజమెం దేదో ప్రకాశించు ని
య్యాదర్శైకరసాత్మకప్రకృతి సధ్యాహారమం దిన్మృద
ప్రాదుర్భావము గల్గుచున్నది జగత్ప్రామాణ్యమందాస్తికో
ద్భేదంబైన సఘాతికప్రకృతి నుద్దీపించు తత్త్వంబునన్. 215

శా. ఏదో పెద్దనిగూఢమైన నిజమెంతే తోఁచు సహ్యాత్మనా
పాదోరాశి తరంగవేగములచేఁ బాతాళమున్ జొచ్చి యం
దేదో జ్వాలగ నావరింప సభమం దేతెంచి విశ్వంబు దా
నై దివ్యామృతమోక్షధామములు సంధ్యారాగమం దారయన్. 216

ఉ. ఆరసి పంచభూతములయందు లయంబయిపోయినట్టి ని
ష్ఠారతిదృక్ప్రపంచకమునం గతి నే మొదలంట పీడి వి
స్ఫారమనోవికారములవంకనుబోక యసంగుఁడై తమో
ఘారణుఁడంచు నెంచు నిజతాత్త్వికుఁ డేకను తన్ను నీశ్వరున్. 217

సీ. ఋతువులలోమారి సాకారమైయూఁజి
మొక్కలలో తొంగి చూచుచుండు
పుష్పంబులోఁ దాఁచి పుప్పొడియై లేచి
శారదాంబులఁ దోఁగి సాగుచుండు
మేఘాలగర్జించి మెఱుపులఁబరతెంచి
మిన్నేరులను బాఱి మెఱయుచుండు
శిఖికావళ్రాలి దిక్కుంభికుంభాల
నెక్కినాట్యముచేసి యొసఁగుచుండు

తే. గీ. ఇట్టులొకటియేమిటి యజాండాట్టహాస
భాసమానమహానందపదమునందు
బాదలి రోదశీకుహారాల భోరుమనఁగ
కదిపివేయును జ్ఞాని విజ్ఞానకళను. 218

ఉ. గ్రాహింప కాపురుషుల్ పికావిక నీ తెఱఁగాత్మసాధనా
ధ్యాపకమైన తాత్త్వికవిధాన పరంపరలందు నీవునీ
రూపముబెట్టినప్పుడు పురుంగును తుమ్మెదతెచ్చి బంభ్రమోఁ
ద్దీపితగానముల్ సలుపుతీరున సోహము పాడఁగావలెన్. 219

శా. ఆలాకర్మల గోడుపీడిన శిఖాయజ్ఞోపవీతంబు లిం
కేలా ! యోగిక మానవంబులను నెంతేదాఁవి మైకాన నీ
బాలోన్మత్త పిశాచ భంగి నభమున్ వర్ణించుచున్ బాడుచున్
నీలోఁజూడుము నాలకించుము మనోన్వేషంబులో చోద్యమున్. 220

— అ ప ఘా ఏ —

గీ. మనసు చిక్కని ఘంటారి మేటి లేదు
[illegible]
భావరసవాహిని [illegible]
[illegible]లసంబుల వెన్నాడి [illegible]. 221

ఉ. తాను నిరీశ్వరుండయినఁ బాత్రికుఁడైనను తానుగన్న వి
[illegible]ముచేత బహిర్గతని చూపుచునుండె నిరీశ్వరత్వమౌ
[illegible]ని త్రోఁచివేసెదిక వాదములేటికి నున్నదంత తా
నైన యదార్థమును కలదంచు తలంచు తపస్వియుగ్రుఁడై. 222

ఉ. ఏమనుజవ్యక్తి చెంపుకొని నీశ్వరుఁడా! యని మొద్దువాఁడు తా
లౌకికబంధితుండయి మహాత్ముఁడుగా నటించుచుపోవు నా
త్మోద్భవ[illegible]తత్త్వమైన దశకోటిముగా మారినెంచువాఁడు తా
నే వివిధావకాశములనెత్తి ఫలాప్తినిఁ గాంచునెంతయున్. 223

ఉ. ఏరునిరీశ్వరుల్ కలుషమేదియుఁ జేసినయట్లులేదవే
ఘోరములైన నీశ్వరుని గొల్పెదమంచనువారిచేయుచు
న్నారదియేమొ నైతికమనన్ దెరఁగట్టె; నిరీశ్వరుండు నా
తీరుఁ బోధకాంబికులఁ దిట్టుహసించు తపస్సమాధులన్. 224

చ. మధువును ద్రాక్షిద్రావి యలమైకమునందు విధూతవాక్సుధా
మధురములైన సత్కవితమార్గములన్ దలపోసిపోసి యా
పథికుఁడు సృష్టిలోపలి పవిత్రభావములన్ గనునట్లునీవు నీ
పథమునఁ దత్త్వమున్ దెలిసి పాడుమునీ స్వకపోలగీతముల్. 225

ఉ. ప్రార్థనఁజేసిచేసి పడరానిశ్రమఁ బడిపొందుచున్ననీ
నిర్థనమైనసంగతికి నేరనిరీతికి వింతతోఁచువా
గర్థముఁ భంగి ప్రార్థనముహా ఫలమియ్యవిదేని యేలనీ
స్వార్థుని నమ్మఁబోకు నిజసంగతినేర్చితటంచు మూర్ఖతన్. 226

ఉ. రాజ్యముచేయుచున్న మఱి కాలనుమోయుచు బానిసీలవా
ణిజ్యము చేయుచున్నను తృణీకృతభద్రపురందరుండవై
వ్యాజ్యముమాని మానసము ప్రాప్తములైన ఫలాప్తితృప్తిసా
మ్రాజ్యముగాఁగనమ్ము మఱిరమ్మను త్రావినవానిపోలికన్. 227

ఉ. మేము తపస్సమాధులను మేల్మిసుగుణ్ పెకలించి మింటిసౌ
దామినులందు వెన్నెలల తళ్కులుబుట్టుమెఱుంగుపెట్టి స్వ
ర్థామము తోఁగిచూడఁగల దారులుచెప్పి నిశాకవాటముల్
వ్యోమమునందె విప్పిసఖుఁడంచితి మాడెస వేఁగుచుక్కలన్. 228

ఉ. మమ్ముపదార్థవాదులు ప్రమాదపథంబున జ్ఞానమార్గముల్
నమ్మఁగఁజెప్పువారని మనంబునఁ గిన్కవహించి తిట్టఁగా
నెమ్మయిరాకుఁడో నెఱసులేఱడు పాఠకులార మీరు యో
గమ్ము తపస్సమాధులమొగంబు లెఱుంగరు వేయినేర్చినన్. 229

ఉ. నీచదువెంతపాటిదది నేర్చిన నేర్వకయున్న నీజగత్
గోచరమున్ మఱుఁగుపడి తోఁచనిచోటు నెఱుఁగఁజెప్పలే
దీచషకానమైకమిడ నెంచనిసీధువుద్రావెదేని దో
బూచిని చేయునిన్ను పరిపూర్ణత మానవులందు గల్గునే. 230

ఉ. అన్నముమాని వత్సరములైన వసింపఁగవచ్చుగాని యే
తెన్నున నిద్రమాని విమతిన్ బ్రతుకంగలవారు లేరు ని
ర్భిన్నసమాధినిష్ఠ నిదురింపకతప్పదు వేల యేండ్లనీ
కన్నులఁజూడుమీ యిహముకన్న మరేమియులేదు మోక్షమున్.

ఉ. [illegible] యున్నది వా[illegible]యనుకే మేటికలన్ బ్రహ్మకో
[illegible]
[illegible] ప్రా
[illegible] 232

ఉ. ప్రతికమ[illegible] సమానములన్ [illegible]మాడెదేల యా
ప్రతి[illegible] యిది [illegible]
స్థితి[illegible]ఫలింపుము [illegible]యిక విశ్వవస్తువాం
[illegible]తములు లక్ష్యముల్ [illegible]ఫలములేమనప్రత్యంగా [illegible]. 233

ఉ. [illegible] కేమియు లేమ [illegible]
[illegible]ద్వయంబులుగాఁగ నెంచి యా
[illegible]తేజమందు జడభావము వెట్టక చూచెదేని యీ
[illegible] సుధాకరుండు దివి రాజిలు పేర్మి రనాసన్నైక్యమై. 234

మ. మహమ్మద్ మానినులన్ వనాప[illegible] నదీ మార్గాలసౌధంబు లా
నధి స్వర్గాన రచించెనన్న నవి యీ విశ్వాసలేవే! వృథా
వృక్షయక్షాది తపస్సమాధులు తదావిర్భావమున్ బాపఁగా
కథలన్ జెప్పి మరల్చునారము మనుక్ గాంచింపఁగాఁ బోకుఁడీ. 235

ఉ. ఎప్పటికైన మేము పరమేశ్వరుఁడిం గని స్వర్గసౌధముల్
చెప్పుల నెక్కిపోయి యట చిత్రము లారసివచ్చి మీకడన్
జెప్పెడు వానలేము, ప్రమాసించిన మ్రొక్కిన నాత్మశుద్ధిలోఁ
దప్పులు లేవు నాతిరుగుఁదారి నడింపఁగరైది యెవ్వరున్. 236

ఉ. మీరలనిరీశ్వరుండని గమించెదు వాఁడు సమిద్ధ జీవనా
కారమలీమసంబయిన కష్టములన్ నివసించి యెప్పు డె
వ్వారిని హింస సేయఁ దభివంచిత మాచమకానసీధు వే
సారసనేత్రతో నప్పుడు నానంగనదే దివి యందు నెంచెదున్. 237

ఉ. ఆవిరిఁబోఁడి నవ్వి వికచాకృతి వెన్నెలఁ దెచ్చిపెట్టె నా
హా! వెలలేని మానగప్రసం దవె కాలెదు మాత్రికంబులా
జీవముగన్న చిత్రరవు చీరముసుంగున స్వర్గతేజ మొ
త్తో విరఁజిమ్ము సోయగము తోరణఁ గట్టిన యట్లు చూచితే. 238

ఉ. సేవిడుచున్న నీమధువు నేను గ్రహించుట కేమివింత నీ
వావల కేగితేని యిది సంబుజనేత్రి లభించకున్న నీ
భావము బంధమై మతిని బట్టి యధోగతిదెచ్చి పెట్టదే
దేవి యిదే ప్రమాణమని తెమ్ము ప్రమోదముతోడఁ ద్రావెదన్.

ఉ. క్షేత్రికమైన నీమధువు పాత్రనుబోసి యొసంగుచుంటి వే
దాక్షిత్వాదియ రాగరస మందిది యెన్నవపాలు నీ సుధా
ధ్యక్షవిలాస వైఖరుల హాస్యరసముండునె జారిపోక నీ
దీక్షతపస్సుకన్నఁ గడు తియ్యని కైపిడుచున్న దుగ్మలీ. 240

ఉ. అన్నిటియందు జీవుఁ డలరారును పానఁ జేసెనేని నీ
కన్నుల కిట్టిగోచరముగాంచును వానికి మానవాకృతిన్
గన్నవిధానమాటలను గల్పిన స్వేచ్ఛగమాటలాడు నీ
తెన్నవధూతకాలమతి తృప్తినిబుచ్చు జగంబు తానుగన్. 241

చ. ఒకమెలజవ్వనిం గనిన యోగిపశ్శీర్ణవి ధూతగాగదో
త్రికృత మలీమసాప్తివి పరించును; లంపటుఁడా మహాసతీ
ప్రకృతి తదేకదీక్ష తన పాటల నీశ్వరతేజ మందులో
నొకయఁబవైన కాదనుచు నువ్విళులూరు రసానుభూతికిన్. 242

ఉ. శోకము మోహమున్ దవిలి శూన్యములోని యగాధసత్వ మా
లోకనసేయ నెంచి పరలోకముపైఁగల యాస వీడకే
వ్యాకులమంది పామరుని భంగి వృధాభవదీయ జీవితా
నీకము పాడుసేయకుము నేరిచి ప్రేమరసంబు ద్రావుమా. 243

ఉ. సంగమసంగతంబయినసంగతి వాక్యమునందు వెల్లు వ్యా
సంగముచేఁగ్రహించి నిజసంగతియందు లయంబునొంది స్వ
స్థాంగలసత్ప్రసిద్ధపు చేలఁదాల్పుచు సంసేవించు మా
గొంగవియుండె యీశ్వరుఁ గోరుకొలంగతి యింకిదేటికిన్. 244

ఉ. మావెనుకేల వచ్చెదరు మాకడ నేమిటి నేర్చుకొందురో
పావనులార భక్తజనవందితులార నిషిద్ధమైన యీ
జీవితమున్ సమాధినివిక్తముచేయఁగఁజూచుడి మాకు వీ
శోవగనేల అమ్మతులతో మము లెక్కడ లేచి పొండికన్. 245

ఉ. మావలె మీరుఁ జేల కొఱమాలి ప్రమాదము దెచ్చికొందురే మీ
దేవుని కొల్చి మీరు కడతేరుఁడు మేము స్మశానవాటికన్
జీవిత మొప్పగా విధి నిషేధములన్ విడనాడిపోవు మా
త్రోవలు మీకు నచ్చవు నశోముఖులాక్ష్వజగాలు జూతురే. 246

ఉ. మేము పరిత్యజించితిమి మేలును కీడు సుఖంబు దుఃఖమున్
నామములేదు సత్యము ప్రశాంతమహావిభవంబులేదు వి
ద్యామధుపానమత్తమతులై విహరించుచు మేఘపంక్తి సౌ
దామినిబోలె చీకటులదాఁటి తమస్సుల నిద్ర లేపుచున్. 247

మ. హృదయద్వారము విప్పి తోఁచినది యేదే కాని నిష్కర్షగా
నెదుటన్ జెప్పఁము సంశయింపకు పరోక్షవ్యాపి హారక్రియా
స్పదముల్ లక్ష్యము సేయ కేవనుమహావ్యక్తిత్వమునిన్ నిల్పుమ
భ్యుదయంబున్ క్షయమున్ గలాదె ప్రజలున్ భాషించినన్ దిట్టినన్.

మ. అపవిత్రంబులు నింద్యముల్ వ్యసనదుఃఖాక్రాంతము స్మీలితా
ద్యపరూపంబులలోన నీశ్వరమహాధ్యాత్మైకతేజంబు నా
తవ మధ్యాహ్నములన్ మలీమసముతై దైవారు నెవ్వారుకో
రిపరిత్యాగము జేయలేరు హృదయోర్విన్ మందువేసంగిగన్. 249

ఉ. జగమునఁ జేసి సౌఖ్యములు స్వప్నమునందు లభించునంచు నె
వ్వగఁ దప మాచరించెద వృథాఘనిబాసినసౌఖ్యమాకలన్
నెగడినయట్టులుండు నది నిండ్రను మాయమృతస్వర్గమైన యో
యగము రసస్వరూపమది యాసవమంగనలందు బోలదే. 250

ఉ. ఆసవమోదదీపరిచితాలవి చారువధూప్రమోదవి
న్యాస విలాసలాలస మహామహితామృతగానలాస్యమో
చేసి నివాళితో విధినిషేధములన్ విడనాడిభాతికా
భాసరసస్వరూప సముపాసకుఁడౌదె కృతార్థుఁడన్నిటన్. 251

చ. పగలు మనుష్యులన్ నిశలఁ బర్వెడుదారుల రుద్రభూములం
దిగిరి జరించు సంక్షుభిత దృశ్యములన్ భయవిహ్వలంబులై
నెగడు జడత్వమూర్ఛ మహాసియువిలాసమె సైక్యమైన యో
యగములనంక నేర్పడెడు సమ్మతిమోదమునొందు మేయెడన్.

చ. నీకును మట్టిబొమ్మకును నేమిటిభేదము జీవచేత నా
లోకన మున్నదన్న నది లుప్తమునెందును మత్తుమందుచే
నీకరణిన్ జడావరము లేకముగాఁ గనుపించుఁగాని యే
దోకనుపించకున్నదనియుత్తమ మాయయొ యీశ్వరుండొకో. 253

సిద్ధులు

ఉ. హేమమునేయువారు రసమింగలమందు నారించకుండనే
మేను మహౌషధీశతము లేర్చినయట్లు రసస్వరూప వి
ద్యామహితాత్మకప్రకృతికై తనలోనజడత్వమేర్చి ని
ష్కామసమాధిలో మనసుగట్టినవారలె సిద్ధులారయన్. 254

శా. గాత్రైపేచుచు ఘూర్ణమై యెరుపమన్ గల్పాంతకాలానల
జ్వాలల్ భూతిములేర్చుచున్ రజనికాధ్వాంతంబుబోకార్చి పా
తాళంబున్ దివియున్ జరాచరములన్ దప్పించి శూన్యంబుగా
నాలోకించుచు తానె యూర్ధ్వయుగాంతస్థ్రంబు యోగీశ్వరుల్. 255

ఉ. చినుకులు ముత్తెమైనను చేష్టితవిన్కులుగావు జీవుడున్
ఘనతర మీశ్వరాకృతిని గాంచిన జీవుడు గాడు పుట్టుమన్
జనము జనత్వమున్ వదలజాలినయంక పదార్థవాదసం
జనితముల్లైన పోలికలు నాగ్రహతేంద్రియమైనమూర్ఖికిన్. 256

ఉ. నైతికమైనమార్గము జనంబులుమెచ్చిన బెక్కుచోటులన్
నైతిక బాహ్యవర్తన గనంబడుచున్నది కాన కొందరా
నీతినిమాని జీవితము నింద్యముగా గనవచ్చు యీశ్వరో
ద్భూతచరాచరంబయిన భూమినితామయి యాక్రమించెడున్. 257

ఉ. మున్నలయాజ్ఞవల్క్యుడు నభోమణిలోపలిశక్తి లాగియ
భ్యున్నతి వేదమున్ బడసెనుర్వి శశాంకనిదింపి యీశ్వరుం
డన్నిటలో మహామ్మదు మహాత్ముడుమూడి ఖురాను దెచ్చెనీ
తెన్నున సాధకుండు తన తేజముతో దివి దింపు వేలకున్. 258

ఉ. చేరి యజాండభాండమున సృష్టివికాసము తెంచి యెంచి యీ
భూరిపరిభ్రమప్రపూర్ణ రసపూరిత చారుసుధాస్రవంతులే
పాఱెడుచోటులన్ నిలిచి భావములో శృతిపెట్టి పాడి యీ
తీరవుగీతికాలహరితో లయమొందుచు జూతురీశ్వరున్. 259

ఉ. చీకటియందె సాధకుడు సృష్టిసమస్తము నైంద్రజాలకుం
డేకముఖానజూపుగతి నీశ్వరరూపమహాపదార్థముల్
లోకములన్నిజూడగల లోచనముల్ గడియించునట్టి య
స్తోకతపస్సమాధినివి ధూతమలీమసులౌదు రారయన్. 260

శా. పాతాళంబు నభంబు ముట్టినవు నీభావంబులో వెల్గులో
లోఁతై యున్న నిగూఢసత్యమును నీలోనున్న జీవత్వవి
ద్యాతత్త్వంబు పృథక్త్వబుద్ధిని నిదిధ్యాసంబు గావించి యీ
రీతిన్ మృత్యువు గెల్వవచ్చు మఱి వేరే దారి లేదేదియున్. 261

ఉ. పారము ముట్టఁగాఁ బ్రకృతిపాడెడుగీతము లాలకించుచున్
చారుప్రభాతవిస్ఫురదిశాత కరాహతివిచ్చిపోవు దు
ర్వారచరాచరాత్మకప్రపంచమునంగల శూన్యభూమియం
దారయవచ్చు నాసవిత నాయమృతంబుదివిన్ బ్రభాతమున్. 262

తే. గీ. భక్తిజ్ఞానపక్వుని పారశీక
పతిభువు జంషీదుపానపాత్రను జగంబు
జూచినట్టుల భువనముల్ చూడఁగలరు
జ్ఞాని హృదయంబులోకముల్ కాంచువేటి. 263

ఉ. జ్ఞానపథంబు మిక్కిలి వికాసమునై నది ప్రాతమైన యీ
స్థానము సద్గుణంబులకుఁ బ్రావలమైనది దీనియందునే
మానవుఁడైన ముక్తిపదమార్గము గాంచునుగాన నీయశో
గానము మూఁడులోకములఁ గంపిలసేయు తమస్సు మాయఁగన్.

—• వంచకులు. •—

ఉ. నీతియు సద్గుణంబులను నేరనివారిని బ్రాఁగుబోతులన్
గాతరులన్ దిగంబరులఁ గాంచినఁ గొందఱు బ్రహ్మవేత్తలం
చాతతపూజ్యభావమున నర్చనసేతురు పూర్వమార్గనం
జాతము జేసెనే కలుషజాలము పాలనురక్తముండునే. 265

సీ. శ్రీకృష్ణుఁడే గొల్లచేడెలం గూడిన
కేళిఁజూచి కృతి సేయలేఁడు
వ్యాసుఁడే విస్పష్టదాసుఁడు నగనేరి
బ్రహ్మసూత్రంబులు వ్రాయలేఁడు
అమరాధిపతి యహల్యాజారుఁడైనని
దిక్పాలవిధిని పాలింపలేఁడు
ఎలమివిశ్వామిత్రముని మేనకనుగూడ
సృష్టికిఁ బ్రతిసృష్టి సలుపలేఁడు
తే. గీ. బాహ్యచేష్టలఁ బరగారు కాంఁజూచినట్లు
నీతిబాహ్యులు తత్త్వమున్ దెలుపలేరు
అంధుఁ డాదిత్యు నెఱుఁగనియట్లు పాపి
యెఱుఁగలేఁడీశ్వరుని చనువెంతయున్న. 266

శా. కృష్ణుండే వ్రజకామినీమణులకున్ గేళోత్సవాఁడైనఁ బ్రా
జిష్ణున్ విష్ణుని రాజసూయమున నాజిన్ భీష్ముఁ డర్చించునా
సహిష్ణున్ శిశుపాలుఁ డేమెఱుఁగఁడాదూషించఁడానాఁడు వ
ర్ధిష్ణున్ కృష్ణుని శత్రుకోటి యటు చిత్రించెన్ దురర్థంబులన్. 267

ఉ. మానసమున్ జయించి బుజమార్గమునన్ నిజతత్త్వ మీశ్వర
స్థానము తానుగా నెఱుఁగుసాధకుఁడిన్ బ్రజఁ దిట్టుగాక నీ
భానునిపైని చీఁకటులు పర్వినరీతి నభంబు మబ్బులన్
బూని మలీమసంబగుచు బోల్చినరీతిని విచ్చిపోవవే. 268

ఉ. నైతికజీవితప్రకరణంబు ప్రశస్తమెగాని చాటునన్
పాతకకజ్జలంబు పరిపాటిగఁ బట్టుచునుండెనింక నీ
రీతులుచూచిరేని విపరీతము చక్కెరపూఁతకత్తిగా
ఖ్యాతినిఁగొల్పు నీచెనఁటిబృందము నేమిటి చెప్పు జ్ఞానమున్. 269

ఉ. కాకము నూకలేరుకొనఁగా రసహీనరవాప్తిదోఁగి యా
కాకలికాస్వరంబు తనకంతముపట్టక కోకిలాకృతిన్
లోకము నిందసేయును నలోకమహామహనీయసత్కళా
లోకనలేని మానవుల లోపములిట్టివెసుమ్మెఱుంగఁగన్. 270

మ. సమయమువచ్చినన్ ఋణముసాయముచేయనివారు భక్తికై
క్రిమమఱియాద నేపగిదిగా నెరవేర్తురు వేసగింజలన్
నిమిఱిరసాలసాలఫల నిర్వృతిగాంతురె భక్తిత్యాగమం
దమరి జితేంద్రియత్వము వదాన్యతగానమృతత్వమేర్పడున్. 271

చ. ధనికులు లేమలేదని సతం బనృతంబుల నాఁడుచుందురే
పనికిని తోడుతారలని పాతనిషిద్ధ నికృష్టజీవనం
బును వెలిబుచ్చువారలకు బోధయసాధ్యముగాన గీతలో
ఘనులకెగాని నీచులకు జ్ఞానమురాదనివ్రాసె కృష్ణుఁడున్. 272

ఉ. లోభికిలేదుమోక్షము లలోకమహామహనీయసత్త్వపో
వైభవమున్నగాని నిజభక్తుఁడు దానము జేసిచేసి యా
లాభము లక్ష్యముంచొక కళాసదృశంబుగఁ జూడనేర్చు నా
నాభయవారకంబయిన నాకము మాటలలోన నున్నదే. 273

ఉ. ఆరసి తత్త్వమార్గములయందు మహామహిమల్ గడించి చె
న్నారుచునుండ కుచ్చితమనస్కులు జ్ఞానుల బ్రహ్మభావమున్
నేరక సంశయాత్ములయి నిందలుజేసిననేమిలెక్క పెం
టారులు నత్తలేరుకొన హంసలు రత్నము లారగింపవే. 274

ఉ. కొందరుతిట్టుచుండ్రు మఱికొందరుగూడి నుతింపుచుండ్రు వే
రందరు వారిలోగల గుణాగుణముల్ ప్రకటించువారు మా
చందము ధర్మమార్గమున సాగుచునుండును నీశ్వరుండు మా
యందు నిరూఢమైయెడలయందు యదార్థము జెప్పఁజూచితే. 275

ఉ. [illegible] సృష్టిబు పిరితంబును మొక్కుచు లంపటుండునా
[illegible] ప్రేష్ఠమునై [illegible]
[illegible] యసం
[illegible] ఘోరమువాసి ముముక్షువయ్యెడున్.

ఉ. హాహహా మంచివారలకు బుష్పఫలంబులు నీడయున్ బ్రీతి
కారముగా [illegible] బకొంబది యభ్యసింపఁగా
నేరదు పెద్దకాలములు ఏల్చియు మోసముచేసి చేపలా
హారముసేయు మిష్టుసలికొబ్బునె సత్సహవాస సంపదల్. 27

గీ. మంచివారలు హితులు లభించకున్న
చెడ్డవారలస్నేహంబు చేయరాదు
మల్లెపువ్వులులేకున్న మానవలయు
ఉల్లిపువ్వుల ముడువగా నొల్లదెపుడు. 27

ఉ. పెక్కురువంచకుల్ గురులపేరునవత్తురు వారిచేతిలోఁ
జిక్కిన ప్రేమభావములచే మతి ముక్కలుచేసివేసి కై
పెక్కగభ్రాంతిబెట్టి మరలింతురు దుర్మ్మయిపోవ ధర్మమున్
[illegible]క్కమునందు నీతినువు నీరయిపోయిన మానఁబోకుమీ. 27

ఉ. లోపములున్నవారు గుణలుప్తులు మూర్ఖులు స్వార్థలాభసం
తాపమునన్ బరార్థనముదాయములన్ హరియించుశుంఠలున్
గాపురుషుల్ ప్రబోధకులుగాఁ గనవత్తురు కొందఱ్ మహా
పాపుల మాయలన్ బడనివారలెజ్ఞానము నేర్తురారయన్. 28

ఉ. దుష్టులు కొందఱీశ్వరునితోఁ బ్రవలు నేర్చెఁడటంచువచ్చి సం
తుష్టులఁబోలె పైపయినిదోఁచిన గోతులుత్రవ్వుచుందురా
భ్రష్టులు పాపులై వ్యథలపాలయిపోదురు కుండకొండలన్
నష్టముసేయఁబోయి యదెనష్టము జెందెడుమాడ్కి నారయన్. 2

కొందఱుతత్త్వవేత్తలని కోపము తాపము దుర్విదగ్ధస్వ
చ్ఛందమరాగ్రహాగ్రసితచండపదంబున నుంపురంబులోఁ
గొందఱు మత్తువస్తువులకున్ గయిచాచెదరిట్టిమోసగాం
డ్రెందరు బ్రహ్మవేత్తలని యారయఁబోకుఁడు కీడుమూఁడెడున్. 282

దేశికుఁడంచు చెప్పి నుపదేశముసేయునుగాని నాత్మసం
దేశమునంచు చీఁకటిని దెల్పడు మాటలచేత తాత్త్వికా
దేశము తెల్లమైనిశల దీర్చెడు వెన్నెలవెల్గుదోఁచు నా
వేశసమాధివచ్చునె ప్రదేశములెన్నిఁటిమార్చి యార్చినన్. 283

— మహత్మ్యములు. —

ఏముమహాత్మ్యముల్ కలుగుటే పరమార్థమటంచు చెప్పమీ
భూమిని పెక్కువంచకులు మోసముజేయుచు వాదలభ్య వి
ద్యామహిమన్ మలీమసులునైన మహాత్మ్యములంచు చెప్పుచున్
గామితముల్ గడింతురవి కాదని చెప్పుటకై యగత్యముల్. 284

అలభగీరథుఁడు దివ్యాపగన్ విడిపించి
 దివినుండి నేలకు దింపినాఁడు
ఆయగస్త్యుఁడు మహాజలరాశిని
 చుక్కైన లేకుండ జుఱ్ఱినాఁడు
మనుసూరు నుదిదీసినను చరాచరముచే
 నీశ్వరుండనుచు పాడించినాఁడు
మొహిదీనుబాదుషా మహనీయుఁడార్షి వ్రా
 త్యువ్వును రావలదని త్రోసినాఁడు

తే. గీ. ఇట్టు లధ్యాత్మవిద్య లెందరెందరో జ
గాన మహాత్మ్యములఁ జూపఁగలిగినారు
నాటివారె శక్తి గడింపవేరినట్టి
వారిలపనేల వేదాంతి వాదమేల. 285

ఉ. మాటలు సేయుచెప్పినను మానసికంబగు సక్తి గాని దే
లాటి ప్రబోధమైన నిష్ఫలంబని యెల్ల మతప్రచారకుల్
చాటిరి సూఫిమహామహిమంబున్ గల యోగరహస్యముల్ జగ
న్నాటకరంగమందపుడె ధర్మములిప్పటికైనఁ జేర్పఁగన్. 286

సీ. విశ్వరూపముజూపి విస్మితుఁడగుకృష్ణు
డారూఢిచే నవతారుఁ డయ్యె
ఆకాశసీమలపై కెక్కి నిజతేజ
మగపర్చి మహమద్ పయంబరయ్యె
చచ్చినవానిని దెచ్చిన లేపి పం
పిన క్రీస్తు దేవునిబిడ్డడయ్యె
జనమేజయుని యజ్ఞశాల సర్పాల నా
కర్షించువారు మహర్షులైరి

తే. గీ. ఇట్టులెందరెందరు నిజయిచ్ఛచేత
మహితమహనీయ మాహాత్మ్య మార్గమునను
మానవాదర్శభావులై మహినిగెలిచి
జగము తరియింపజేసిరా నిగమనుతులు. 287

శా. మూసాకాలమునాఁడు మాంత్రికులు సంబోధించిశాక్తేయ వి
ద్యాసక్తిన్ వివిధాస్త్రశస్త్రముల నిర్ధత్వంబు కల్పింప స
ధ్యాసన్ దండముచాచి తత్క్షణను విధ్వంసంబుగావించి వి
శ్వాసం బీశ్వరశక్తిపై మలిపె మూసాముక్తకంఠోక్తిచేన్. 288

వ. నగరునిపుత్రు లాకపిలుఁ జంపుటకై చనుదేర వారలఁ
దెగడక కన్నులఁ దెఱచి ధిక్కృతిఁ జూచిన మండి బూడిదై
మొగిసి రదే త్రికాలములనేని జయించు మనోబలంబునం
దగవను నగ్నిభౌతిక మహాగ్నికి సృష్టికి హేతు వారయన్. 289

చ. ఒకఁడు జయించెమృత్యువును నొక్కఁడు మృత్యువుఁజూచినాడు నిం
కొకఁడు జరాభరంబు నవయౌవనముగ్గల మార్చినాఁడు నో
ర్తుక నిజనాథుప్రాణములతోఁ జని క్రమ్మరఁ దెచ్చియిచ్చె నీ
ప్రకరణముల్ నిజార్థప్రతిపాదకముల్ తెను గన్నవారికిన్. 290

తే॥ సీ॥ ఈమహారూఢమార్గంబు నెఱఁగినట్టి
వారిచర్యలె వేఱు సంసారఘోర
వారినిధి వారలున్న దుర్వార వైరి
వారములఁ గూల్చి సాక్షిరై నరలుచుంద్రు. 291

ఉ. దక్షుఁడు నీశ్వరుం దెలియదారి యెఱుంగక యజ్ఞదీక్ష వి
శ్వక్షయమైన సంగతి నెసంగఁగ నాతని యజ్ఞపూరుషుం
డక్షురలీలఁ గాల్చి నిలయం బొనరించెను నాఁటినుండి జా
తిక్షితి నూత్నసన్యముల దీక్ష వహించె జగంబు మెచ్చఁగన్. 292

శా. విద్యాకౌశలమున్ గవిత్వమును విద్వేషించి గర్వించు నం
వేద్యావద్యుల రబ్బువారిని ఖురాన్ విజ్ఞానసత్కావ్యమున్
హృద్యంబౌ శ్రుతు లీశ్వరుం దెలిపి నిర్ణించెన్ మహమ్మద్ రసూ
లాద్యం బైన రసస్వరూప సముపాస్యచ్ఛాంతి సంధిల్లఁగన్. 293

సీ. లోకవాంఛలఁ గుంది లోలతఁ గడుజెంది
పురుగులవలె చెడిపోవవలదు
మతమతాంతర వామమార్గాలఁ బడి బ్రహ్మ
భావంబు తేజంబుఁ బాయవలదు

జ్ఞానమహానశాస్త్రంబు విడనాడి
పరధర్మములఁ జేసి మఱియవలదు
ఈజన్మఁ గాకున్న నై జన్మలో మోక్ష
మొందెద నృని మోస మందవలదు

గీ. తెలిసి యీజన్మరాదు మృతి యనెడు సుడి
గాలి హాతమార్పఁ దుదకు నే గక్షివకొ
మొలిచి పూలు పూచియు రాలిపోవునట్లు
పోవుదురు జీవు లారీతిఁ బోలవలదు. 294

సీ. దేహాభిమానంబు త్యజించునదాఁక
జ్ఞానమార్గంబులో స్థాన మేది
భక్తిని గురువు రాపాడించి పీడించి
చిచ్చులోపల పరీక్షించవచ్చు
సన్యాసిఁ జేసిన సామ్రాట్టుఁ జేసిన
స్వామి నీవే యను భక్తవరుఁడు
అపరోక్షవిజ్ఞాన మైనమోక్షమునకు
సోపానములు గట్టి చూరఁ గొనును

గీ. తేలిపోయినవారు పాతాళమునకు
జారిపోదురు నుభయభ్రష్టతను జెంది
భ్రాంతులను బొంది డింది హాక్రందనమున
క్రిందిమెట్లకు దిగిపోయి కీర్తిఁ బాసి. 295

ఉ. వంటకుఁ గుండ త్రవ్వుటకు పారయు దుక్కికిఁ గోల వ్రాతకున్
గంటము లె ట్లగత్యమొ యగత్యము దేహము మోక్షసిద్ధికిన్
రొంటెని కూటికుండవలె నుంచినఁ జీకయిపోవు దుక్కికిన్
గంటము వాడిన ట్లగునుగావున భక్తుఁడు మేలుకోవలెన్. 296

సీ. పగలంత యేదో యుపాధికై శ్రమపడి
మాపులు పోయి గ్రామాలవెంట
పడి వారు నిజంబుగాఁ దలపోసి య
నుష్ఠాన మొనరించి నుడువుచుండు
రట్టివిజ్ఞానంబు నాదర్శముగఁ జేసి
యెలుగెత్తి ప్రజకు బోధింపుచుండి
రపుడు వా రొనరించు నాత్మసమర్పణ
మధ్యాత్మశక్తిని యరసి యరసి
గీ. వేనవేలుగ ప్రజదీక్షఁ బూనుచుండి
రది స్వరాజ్యంబుకంటెను నధిక మనుచు
వరదవచ్చిన నేటికైవడి దిగంత
ములకు వ్యాపించె నామతము:లు జగాన. 297

వ. శలభము దీపమందుఁ బడి జచ్చెడుకైవడి నీశ్వరాకృతిన్
విలయమునొందఁ జేయును వివేకిమలీమసకర్మటోలముల్
తెలియనివారు భక్తు లని తెల్పుచు నిల్గుచు కోళ్ళలీల కూ
తలు సిడుచుందు రందు బలిదానము త్యాగము ప్రేమ యున్నదే.

తే. గీ. ఇట్టులే మంచిచెడ్డ లేయిబను నిలుచు
నిలువ రెవ్వరు కాలంబు పిలిచెనేని
కాలగర్భములో లోకజాల మెల్ల
మణగిపోవుచు నున్నదే క్షణము క్షణము. 299

ఉ. జీవకళాకలాపములఁ జెన్నలరారెడువారు సిద్ధులన్
దేవతలన్ జయింపఁగల తేజముగల్గినవారు తెల్వికిన్
దావలమైన మానసికతత్వమునన్ సభలందు వాదమం
దీవా నేనా యంచు వచియింపఁగనేర్తురు మానవభానమల్. 300

శా. గోటి లక్ష ఫకీరులున్ బుధులు ముల్లల్ పండితుల్ నిద్రింప నా
గారంబుల్ పటికింపఁగా "హాసనుల్లానిల్లా" "బుర్హాను" త్రా
గోరించి పురానునేర్చి దరియున్ కృష్ణుండుగా వచ్చి సాం
పారన్ వేదము నాల్గువల్కునకు నేర్పున్ జాతి మత్స్యాకృతిన్. 301

ఉ. ఎందఱో యీసమాధుల నదేపనిగా నిదురించుచుండి రిం
దెందఱు లేచిరో మఱియు నెందఱు క్రన్ననఁ జెంది పూఁడి యీ
చందము నేరనట్టి తెరచాటున మాటయి మాటలాడకే
కుందుచునుండిరో తెలుపు గోపిమెఁ గోర్కెయు లేదు పూర్తిగన్.

చ. ధనమును వైభవంబు ప్రమదం బగు రాజ్యరమావిభూతియున్
దనరినవారికన్న ఘనమునంచితి విద్యనె గౌరవింతు రా
ఘనులు మహాతపోమహిమ గల్గినవారిని పూజసేతు రా
యనుపమబ్రహ్మవిద్య నమృతాకృతి గూర్చును మాట లేటికిన్.

తే. గీ. కానఁ బరువులకంటె విజ్ఞాన మధిక
మదియును హృదయాంతరస్ఫూర్తి యైన నీశ్వ
రుని యెఱింగించు విద్యగాఁ దనరవలయు
నవుడుగాని తక్కించఁగా నలవిగాదు. 304

ఉ. జంకుచునుండు మన్నిటను జంకకు దేనికినైనఁ గాని యా
వంకను వచ్చినప్పు డరిభంజనదగ్ధదవాగ్నిఁ బోలె ని
శ్శంకను మార్చివేయుము వెవన్ గపిలుండు మహాత్ము దాపదన్
శంకరమారమారకముచాట్పున జ్ఞానదవాగ్ని వ్రేల్చరే. 305

చ. జడము ప్రపంచజీవితము జన్మలయాకృతి దీనియందు నీ
నడత నిషిద్ధమైనది యనంతమహామహిమాస్వరూప మే
ర్పడవలె నన్న నూపిరిని గ్రాలెడు చక్రము లాగు దృష్టిలో
నిడుకొని వాని నూర్ధ్వమున నెట్టుము నాశము రాదు ప్రాణికిన్. 306

చ. నిజములు నీశ్వరార్థమహనీయపదంబులు చెప్పినేని యా
ప్రజలకు నచ్చ వేయెడల వాదములోని నయుక్తికంబులే
ఋజువులు నమ్మమందురు నతీంద్రియమైనది బ్రహ్మతత్త్వమే
ఋజువులఁ బోలు పోలికల నెంచెడి నన్నిపదార్థముల్ కదా ! 307

ఉ. మీరు వచించుమార్గములు మే మవి కా వని చెప్పలేము మీ
దారి రసానురాగభరితం బయి యుండిన నుండవచ్చు నె
వ్వారికి వారు నిక్కముగ బంధము వాసెద మన్న మాటలో
పారము ముట్టఁగావలయు పావనమైనది గాదె జ్ఞానమున్. 308

మ. ఒకటే యున్నది రెండులే దనినచో నున్నట్టి సద్వస్తువే
సకలంబై నచరాచరం బయిన విశ్వం బంచు దోఁచుం గదా
యిఁక నీ వెక్కడ నుంటి వీతపము లిం కేలా భయం బేల బం
ధకముల్ దేనికి ఉత్తవాదములు మిథ్యాభ్రాంతి వర్జింపుఁడీ. 309

ఉ. చీఁకటి పోయెనేని నిజజీవితమున్ మరణంబునుండి చీ
కాకు వహించకుండ నరకంబును బంధము వాసి స్వర్గమున్
నాకము జేరవచ్చు నిహమందె సమస్తము నున్నవిట్టి యా
లోకన లేనివారు పరలోక మటన్న నెఱుంగనేర్తురే. 310

మ. వేదాంతం బన పారిభాషికపదావిర్భూత వాక్యార్థ సం
వాదానూనకుతర్క లోక కుహనాబద్ధంబుగాఁ బోవ దిం
దేదో పెద్దనిగూఢసత్యము మహాస్వేచ్ఛావిహారక్రియా
మోదంబున్ రసమున్ బ్రియంబు నిజమున్ మోక్షంబు నొప్పారెడున్

ఉ. పోయినకొంపలో చిక్కిపోయిన కజ్జలలీల మాంసమున్
బోయిన యస్థిపంజరము బొత్తిగ నేలకు వంగిపోయె న
య్యో ! యగుపించఁ డీశ్వరుఁడు ఊహకుఁ దోఁచని యీనిశీథిలోఁ
బోయిన నేమిలాభ మని పోయెను బుద్ధుఁడు నాస్తికాకృతిన్. 312

ఉ. లోకము లెల్లఁ బ్రేమమగు లోచనముల్ బరికించు నాకళా
లోకనమందు దివ్య మగు లోపములన్ సహింపలేక ము
ల్లాకర మైనచిత్రములయందు లయంబు బయల్పడంబు చెప్పరే
నాకము గానలేకఁ బ్రజనాశపథంబునఁ బోవు రయ్యయో! 313

* వైరాగ్యము. *

శా. ఆలోచించితి నెల్లమార్గములు దివ్యాదర్శమా జ్ఞానవి
ద్యాలోకంబున మూఁడులోకములు మాయం దేవిరాజిల్లు ని
ర్లోలత్వంబు వృథా ప్రయాసములలో లుప్తంబులై యున్న మో
దాలన్ నిల్పఁడలేము తథ్యముగ మోక్షంబొక్క వైరాగ్యమే. 314

ఉ. శాస్త్రము పారిభాషిక ప్రశస్తపదంబులచేత జ్ఞానసం
భస్త్రిని నూదుచున్నది పరిభాషితంబగు డీనిలో రసా
విస్త్రకమైన నాదపరిపుష్కృతమందు మనంబుఁ జేర్చితే
దస్త్రితయంబులైన రథనంబుల ముక్తిని గోలుపోదువే. 315

చ. వనితలదృక్కులే యురులు వాక్కు విషంబు కరంబు ముంగురుల్
ఘనతరకాలపాశములు గాఁగను యోగికి వారియందుఁ బ్రే
మను వెలిఁబుచ్చు లంపటులమధ్య నిమేషము చోటులేదు యె
వ్వనిది నిజంబొ యెవ్వని దబద్ధము చెప్పఁగలేము నేరుగన్. 316

చ. ఇతరులతెన్నుఁ జూచి యిద మిత్థము చెప్పఁగలేము లోకజీ
వితమున శాంతి లే దెచట విన్నను కాలము చుట్టుచున్ నిమీ
లితనయనంబులన్ దిరుగలింబడు గింజలలీల నొక్కుచున్
హాత మొనరించుచున్నది మహాత్ములఁ బామరు లొక్కరీతిగన్.

ఉ. ఈవిధి మెచ్చినాళ్ళు విలపించెద వెవ్వఁడు దిక్కు నీకు నీ
కావల నున్నపంత మఱి యంతము లేనిది దీనిలోన నీ
జీవిత మార్చితే చిరిగి జీర్ణములౌ వసనంబు లేమియున్
గావ్ర యశేచ్ఛలోకముఁ గల్గుని కానముఁ జూడు మంటకన్. 318

ఉ. కొండల జారు నేఱ్ఱువలె కోమలమున్ దిగజార్చి కాలనా
ఖండము విసిలజాలములు కోమియు తెల్లగ మార్చివేసె నీ
పండిన నెత్తిప్రాలు ముసువం దలపోసెద వేల నీ వయో
ఖాండము బ్రద్దలై రసము వాయకపూర్వమె సొంపు నింపుమా.

శా. నీకున్ దోఁచినదెల్ల నిక్కములుగా నిర్ధారణన్ జేయ కా
లోకింపక దెరచాటు సూనిజము నీలో నున్నదే యున్నదం
దేకోద్ద మలినావభావములుగా నీక్షింపఁగా వచ్చినన్
జేఁకల్గున్నవ టంచు నెంచు మట ప్రాచీనోదయోద్భాసమున్. 320

ఉ. తృప్తి జయంబులోఁ గలదు తృప్తిని దుర్జయమందు గూడ నం
ప్రాప్తము జేసికొమ్ము సుధపానము చేసినవాఁడు హాయిగా
సుప్తిని జెందునట్లు పరిశుద్ధ మనోమయుకంబు యోగికా
వ్యాప్తిని నిస్పృహాక్ బడయునంద ప్రశాంతత వచ్చు నంతటన్.

ఉ. పోయెడువానికై వగవఁబోవకు మెప్పుడో కాలగర్భమం
దీయఖిలంబు దాగి యగుపించదు యున్న దినాలలో సుధా
పేయమునో ప్రజీవిత నిమేషము నీదని జ్ఞానయోగమై
హేయము ద్రావుమన్ బవలు రేలు వినోదముబుచ్చు నెచ్చెలీ. 322

గీ. ఎవ్వ రేకీడుఁ జేసిన నొవ్వవాఁడ
నలదు తనపాత్రమును దిట్టవలయు నొట్ట
నేది వ్రాసెనో యదె మన కెదురువచ్చు
దానికై చింత సేయుట మానవలయు. 323

సీ. పలికెపై సుద్దగీతలనెల ప్రపంచ
జీవరాసులమాపులు చెడిగిపోవ
ప్రాయమున [illegible]
నవని [illegible] 324

శా. [illegible]
[illegible]
కాలం [illegible]
వేళన్ [illegible] 325

గీ. ఆకమురవుల [illegible]
గాదు మూ[illegible] లోకంబు నెఱవు
కొన్న, అవనక [illegible] కు[illegible]కునెఱల
దాని గనరాదు భూనభోధ్వాంతమునుండు. 326

ఉ ఏటికి యీవిచార మది యేటికి [illegible] బాసికొంటి కే
లాటి తెలుంగు లేక యిటు లాతికథంబులు తొక్కి భీతి ని
చ్చోటను మీఱ మేమముల చూచుచునుంటివి లాభమేమి యే
నాటికి యేమి కాఁగలవొ నన్నిలి [illegible] కర్మముక్. 327

చ. ప్రతిసమయంబునున్ విషముభంగి తలంచుము ఏది ఎప్పుడో
హిత మొనరింప కిబ్బతుకు [illegible] గ్రాలుచున్
గతములకై ప్రలాపమును కాఁగలదానికి చింతచేసి నం
తతము విచారసాగరము దాఁటఁగనీయదు మోక్షదానికిన్. 328

ఉ. ఏది జితేంద్రియత్వ మఱియేది యథార్థము జ్ఞానతత్వ సం
పాదనయందు త్యాగము పవాసము శీలము నైతికంబు మ
ర్యాద పరోపకారము సహంకృతి నాత్వికసిద్ధి ఏదిలో
నేది కొఱంతయున్న మఱి యేఁగలివన్ను మహాత్మ్యసంపదల్, 329

శా. ఏ మైనన్ భగవంతుఁ డుండి కరుణాభీష్టాప్తి కాపాడు నాఁ
డౌదార్యంబును మోదమున్ విజయమున్ యోచించు తేదేని నిః
ఖేదం బైనపథంబు మానవులకున్ గ్లిష్టంబు విజ్ఞాన ది
వ్యాదర్శంబులు వేయు పోల్చఁదగ దధ్యాత్మ్యంబుతో లోకమున్.

శా. ఎన్నో భాగ్యము లున్న నెన్నొ విజయాభీష్టంబులున్ గల్గి సం
పన్నత్వంబునఁ దూఁగుచున్న ప్రియద వ్యాపారపారీణుఁడై
ఖిన్నత్వంబును బాయఁ డజ్ఞుఁ డయి యేక్లిష్టాశకోఁ బోయి సం
ఛిన్నం బైన మనంబుతో నగచి వాంఛించుఁ విచిత్రంబులన్. 331

మ. వలయే వస్తులఁ దెచ్చిపెట్టుదు నలన్ బహుళ్ ప్రమాదంబునన్
బలియై పోవును కాలవాహిని ఘటప్రారబ్ధమున్ బట్టి యీ
కలిమిన్ లేమిని తెచ్చిపెట్టు నెడ దుఃఖంబున్ సుఖంబుఁ మను
ష్యులకుఁ దప్పవు కర్మబద్ధులు ముముక్షుల్ కారు నానాఁటికిన్.

చ. ఒకయవతారిచే వరములో ధనధాన్యములో పురంబులో
వికచసరోజలోచనలొ పృథ్వినెయొ కోటినయంత పొంది యీ
రక తిని నిద్రపోవునెడ రావొకమృత్యువు వచ్చెనేని యీ
సకల ధరాప్రపంచకము చచ్చినవారలవెంట వచ్చునే. 333

ఉ. చీఁకటియందు దుఃఖములచేఁ జివుకంగల జీవితంబు నీ
వే కడఁ బెట్టఁబోకు మిది యేమిటిలోకము మూఁడునాళ్లము
ల్లె కడతేరుచున్నది యహంబులు వస్తులు బాణవంక్తులై
తాఁకి చికాకుపెట్టు ప్రమదంబను నానదుమూను మే యెడన్. 334

ఉ. అచ్చపుజీవితంబు కలయట్టిది జీవుని బంధమోక్షమి
ల్లెచ్చటినుండి వచ్చినవొ యీశ్వరుఁ డెవ్వఁడొ యేది పుట్టుచున్
జచ్చుచు నున్నదో తెలియఁజాలనిభ్రాంతి తపస్వి నిద్ర పో
వచ్చునె యీజవంజవము బాసి తమస్సును గెల్వఁగావలెన్. 335

ఉ. కొందఱు విద్యచేతఁ బరమున్ బ్రజగంబు దెలుఁగవచ్చునం
చందురు కొంద ఱాత్మనియుక్తి నుపవాసముఖాత్మకోటి మా
యందు ప్రకీర్తనొందు నని యందుఱు కొందఱు మోనగాండ్రు కిం
చందము లన్ని యున్నవని సాధులు పల్కుదు రక్షకాముత్రై. 336

ఉ. భాసురజీవతత్త్వము ప్రభావితపూతమైన బ్రహ్మజ్ఞా
జ్ఞాన నెఱింగి నేర్చికొనఁజాలినదే ఫలుకోత్తమేయుప
న్యాసము లిచ్చి చెప్పఁబడునన్నది కాదది దుర్ఘటాప్త వి
న్యాసముచంద మీశ్వరునియందు లయంబగు మార్గ మారయన్.

ఉ. చచ్చుట యీశ్వరుం దెలియుజ్ఞానము నేర్చి విశుద్ధుఁడై స్వతం
త్రేచ్ఛఁ జరాచరంబులు జయించుచుఁ జెల్లునుగాని జ్ఞానికిన్
బిచ్చముకిది స్వర్గము లభించినఁ జెల్లదు దానికన్న యీ
మచ్చు దరిద్రజీవితమె మంచిది మంచిదిగాదు శైక్ష్యమున్. 338

ఉ. ఘోరమృతిస్వరూప మిది ఘోరవిషానలదగ్ధభూమి దు
ర్వార దురంత దుఃఖ మిది రావల దన్నను లెక్కసేయ కా
దారిని బోవువారె భయదంబు జడత్వము బాపి యీశ్వరా
కారము జూడనేర్తురు నగాధ మహామహసీయపద్ధతిన్. 339

శా. వేదాంతం బని కొందఱీశ్వరునకై విశ్వానకై పెక్కు దు
ర్వాదంబుల్ పొనరింతు రెందుకవి విధ్వంసార్థకే గాని దే
హాద్యశ్యంబుల మాని జ్ఞాని హృదయాంతర్వర్తిగా నీశ్వరున్
మోదం బారఁ గ్రహించి మించి విహరించున్ దానె బ్రహ్మాండమై.

సీ. మతము లన్నియుఁ బోవు మతవాదములుఁ బోవు
జ్ఞానమాదర్శమై వ్రాలఁగలదు
విద్య లన్నియుఁ బోవు విన్నాణములుఁ బోవు
విజ్ఞానదీక్షయే వెలయఁగలదు

శాస్త్రంబులును బోవు శస్త్రంబులును బోవు
తన మనశ్శక్తియే తనరఁగలదు
రాజ్యంబులును బోవు రారాజులును బోదు
నీశ్వరరాజ్యమే యేలఁగలదు
గీ. శాంతి చేకుఱు నన్నశస్త్రములు గలుగు
నీతిబాధలు మొదలంట నెగిరిపోవు
ప్రేమ సెలయేర్లు పాఱు హృద్వీథులందు
నదియె విజ్ఞానదివ్యరాజ్యార్థ మరయ. 341

* శీలము *

చ. చెడితి నటంచుఁ దా నొకటి సేయఁడు చేసెడివెల్ల చెప్పి వె
ల్లడిగ నొనర్చు దాన పరలాభము లేదనుకొన్న మోసమున్
బొడమదు నైతికం బనుచు బొంకుచు చెప్పెడి దొంగవాఁడు చే
సెడిది మఱొండు నీయఘముచిచ్చయి కాల్చదె యంతరంగమున్.
ఉ. నెల నుడుకోటి మబ్బుతెరనించి వెలుంగును మాటుసేయు నె
చ్చెలుల దమారమున్ గలిపి చెల్చుడు నైతికరాజకీయ వా
ర్తల నెవ రాలకింతురు పరస్పరప్రత్యయనేయబుద్ధు లా
వలపతితావశేషములఁ బాయరు బాములు వర్ధకాలమున్. 343
ఉ. కల్లలు భావజన్యములు జ్ఞానపథంబున మాటలాడఁగాఁ
జెల్లద దేది యీశ్వరుని జేరెడుత్రోవ యథార్థ మేది సం
ధిల్లు నిజాత్మతత్త్వమును దృష్టిగతం బొనరించు నేది యా
యుల్లము భావగీతములతో నలరించి మెఱుంగఁగావలెన్. 344
ఉ. దారులు కావు మృత్యువును దన్ని నివృత్తిని గాంచునట్టి సం
స్కారముచేఁ జరాచరము గాంచుటకై హృదయాగ్నికీలలన్
జేరి శరీర మాహుతిగఁ జేసినఁగాని నిజంబు నీశ్వరున్
జేరెడుదారియే దొరకి సిద్ధివహింపదు జ్ఞానయోగికిన్. 345

ఉ. దారులు కావు మృత్యువును దన్ని జితేంద్రియులై గుణాన్వితా
కారమలీమసం బయిన కర్మను డించి నిజాత్మతత్త్వ సం
స్కార నమున్నతం బయినజ్ఞానము నేర్చుటకై జపవ్రతా
చార మఖాదికర్మములు సంధ్య లుపాసన యర్థ్యసిద్ధులున్. 346

చ. తపమును జేసిచేసి పరతత్త్వమహామహితైకతేజమున్
గపట మెఱుంగనట్టి తన కాంతినిఁ గూర్చి నితాంతశక్తితో
నవుడు భవిష్యదర్థముల నీశ్వరరూపము జూచుచుండు నా
యపరిమితప్రతాపమతి కయ్యోతుశౌచము శీల మారయన్. 347

గీ. నిష్టలోపల లక్ష్యంబు నిలిపి నిలిపి
వెలుఁగుఁ గనుఁగొను యావెల్గు వెలుప లున్న
యీశ్వరునిఁ గన్నమేటి కిం కెవరు సాటి
సాటిలే దైహికము జగన్నాటకంబు. 348

మ. తరుగన్నేరని బ్రహ్మతేజ మెద నుద్యల్లీల నిండార మ
త్సరమాయాతమ మంతరింపఁ దపమున్ సాగించి యీరేడులో
కరహస్యంబులు గాంచునట్టి సుగుణాకారైకతేజస్వికి
యిరులన్ గాటుగ పట్టియున్న తెర యక్షేయడ్డ దేనాఁటికిన్. 349

చ. సహజములౌ జరామరణసంగతముల్ భవదుఃఖమిశ్రితా
వహ మిహజీవితంబున శుభంబులకై వగఁ జెందకంటె త
ద్విహిత నిషిద్ధభాజనపరంపరలన్ ముద మొందువారికే
మహిత సుఖానుభూతి యమృతత్వము జిక్కును మాట లేటికిఁ.

* ప్రత్యుత్థానము *

ఉ. ఈహయవాహనుండు హయ మెక్కిన నీతని నెత్తి పాంథసం
దోహవిచారభార మదె తోఁగెడు మానసికైకభార మీ
దైహికమందు లేదు దృశమందు వెలార్చెదు కర్మభారమీ
దైహిక మార్పుచున్న దల తాడిని జువ్వినిధావ కౌఁగలిన్. 351

ఉ. ఆరసవాహినీశతము కడ్డము కట్టుము కట్టివేసి శృం
గారరసానుభూతి మెయి కాలహతిన్ దిగు లొందఁ బోకుమ
య్యో రమణీయ వైభవ మహోన్నత దివ్యపథంబు మాని యే
దారిని పోదువోయి యమృతంబును బాసి వినాశికై వెసన్. 352

ఉ. నీ వనుయోడ నీ బ్రతుకునిర్ఝరిస్రోపల వీడు మద్ది యే
త్రోవకొ లాఁగివేయు నదె తీరపుశాంతిపథంబు గాగ నీ
భావము మార్చు మామధురపానము మైకముగూర్చు నందు నా
నావిధ వాసనార్థ మలినంబు లయం బయిపోవు నెచ్చెలీ! 353

శా. కాలం బంతయు మాఱిపోయినది యాకావ్యాలలో పాట లీ
వేళన్ బాడిన నవ్విపోదురు జనుల్ విద్యుల్లతాతన్వి యే
న్నో లాస్యంబులు జేయుచున్నది తెరల్ ద్యోవీధి భేదించి నీ
లో లావణ్యముఁ జూపి వానితెగువన్ బోకార్చుచూ వేకువన్. 354

ఉ. పువ్వులమధ్య తుమ్మెదలు పోవుచు మోదము నొందుచుండఁగా
నివ్వసుధన్ పురుంగులు వసించి ప్రమోదముగాంచు మోదమున్
నెవ్వగలర్థభేదముల నేర్పుదు నెల్లర కొక్కరీతి యీ
దివ్యపతంగభంగమును తేజమునిచ్చు నయాచితంబుగన్. 355

చ. తెలిసిన వన్ని మిథ్య లవి తెల్వికి నందని యంతలోఁతులోఁ
గలవు సుమంబువాసనలఁ గ్రాలిన రాలెడు నైజ మున్న దా
విలసన వైఖరిన్ నలిపివేసినరూపరి మాఱిపోవు నీ
కలన నిజంబు గూఢ మయి కానఁగరాదు జడత్వ మూర్తికిన్. 356

ఉ. ఆవవపానమందు నడియాసవికాసము భావమానసం
వాసితమైన ప్రేమరసవాసితమైన వధూవిలావ వి
న్యాసము లాప్తవర్గ పరిహాసకదూర్వహమైన తృప్తికై
లానముకన్న గొప్పదని లాస్యముజేసెదు చూచితే చెలీ! 357

శా. ఏవో ఘోరవిషంబు వహ్నివలె నెంతే కాలగర్భంబులో
ప్రాదుర్భావము నొంది విత్తినిమిసుల్ వర్షింపఁగా వచ్చు నా
పాథోరాశి తరంగమాలికలలో దైవారు ఖేదించి నిః
క్షేమం బైన పథాన కే వనెను వ్యక్తిన్ నిల్పి మోదింపుమా. 358

శా. ఏవో కాలము లైహికాకృతి వదే నెవ్వానినో పాముకం
దేవో పెద్దవిషంబు ముక్కు దశేఁ జీవ్యృష్టిన్ బ్రతిష్ఠించు నం
వాదం బెల్ల ఫలింప నాతనిజయధ్యానంబు దిక్కుంభికుం
భోదగ్రంబుల నెక్కి కీర్తిసతి సేయున్ ముక్త కంఠంబునన్. 359

చ. ప్రకృతిని మాటుఁ బెట్టి విషవాయువు వీచెడు చూడు నీకళా
వికృతి నిపాత మై యడుగు మెల్లనఁ బాఱెడు నిల్లు జీవిత
ప్రకరణముల్ ముగించెదవె రాగరసైక సుధాసవంతులన్
శుక పిక శారికా నినదశోభిత వనయిచూడుమోదివై. 360

ఉ. పంటను గడ్డిమేసి పసువర్గము హాయిని జెందు గడ్డి న
ట్లుంటుట పాప మన్న నది యాతపమందున మాఁడిపోవు ప
న్నుంటక నూఁడిపోవు పతనావహతి రెంటికిఁ దప్పఁబోవది
ట్లుంట విరాగరాగఫల మొక్కటె యేటికి వ్యర్థవాదముల్. 613

* భ్రాంతులు *

శా. విద్యాగంధము లేనివారికడ నీవేదాంతవాదంబు కృ
త్యాద్యావస్థకుఁ దెచ్చు కావున నుపన్యాసంబు వర్జించి నీ
హృద్యస్వానుభవైకవేద్య మహిమా దృగ్గోత్రవశక్తిన్ వచో
భేద్యం బైన రసాబ్ధివీచికల నొప్పింపన్ దగున్ జ్ఞానివై. 362

శా. యావచ్ఛాస్త్రము విద్య నేర్చినను బ్రహ్మాండంబులో నొక్క సం
ఖ్యావృత్తంబు తరింపలేరు మఱి యీవ్యాఖ్యానకారుల్ మహాం
ధీవిధ్వాంత తమో నిగూఢమతి వాదింపన్ బ్రవర్తింతు రా
యావాదంబులఁ గల్గఁ డీశ్వరుఁడు నీవై యుంటి వీ వారయన్. 363

ఉ. ఊహలు భ్రాంతిజన్యములు నున్నవి లేనివి చేర్చిచెప్పు సం
దేహమతుల్ భవాబ్ధికడతేఱఁగ లేరు నిజంబు నాత్మలో
సాహసముంచి చెప్పుమట చిక్కు ఘటించిన తప్పులేదు నీ
వైహికమందు వ్యక్తిగతమైన ప్రపత్తి ప్రతిష్ఠ చేయుమా 364

శా. వేదాంతంబులు యుక్తివాదమను విభ్రాంతిన్ విసర్జించు మీ
వేదాంతంబు రసానుభూతినెద నావిర్భూత చైతన్య వి
ద్యాదయితంబగు ప్రేమ పాకములు సధ్యాత్మంబుగాఁ బోల్చి సం
పాదింపందగు జీవశక్తి యమృత ప్రాయంబుగా మాఱఁగన్. 365

మ. సదసద్భేదము లర్థశూన్యములు నీసంసారతాపత్రి యా
స్పదమా లోకము మిథ్య గా దిది స్వభావంబైన సద్వస్తువం
దుదయంబైనది మృత్తికాఘటములం దున్నట్టి భేదంబు ను
న్నది లేదన్నది దృశ్యమాత్రములు నానారీతులన్ మాఱినన్. 366

శా. అజ్ఞాన ప్రతిబంధకంబులగు నీ యాదర్శముల్ మాని ది
వ్యజ్ఞానాత్మకమైన తెల్వి తనలో నాధారమై యుండ బ్ర
హ్మజ్ఞానంబున దాని నేర్చితమనుల్ మాయించి లక్ష్యంబులో
జిజ్ఞాసన్ గుఱిజేసి నీ మనసులో జిన్మాత్రు నూహించుమీ. 367

శా. వేదాంతం బని చెప్పుమాటలు మహావిభ్రాంతి దీపించు నం
దేదో యున్న దటంచు నూరక వితర్కచ్ఛావిఘాతక్రియా
వాదంబుల్ సచరింతు రంతయె ప్రభాభాస్వత్స్వతంత్రైక వి
ద్యాదర్శం బగుశక్తి రానియెడ వ్యర్థాభాసమే కాదొకో. 368

శా. ఆత్మానాత్మలు రెండు వెండియు నవిద్యావిద్యలున్ రెండు జీ
వాత్మప్రత్యగభిన్నతత్త్వప్రకృతిత్వాభాసముల్ రెండు న
ధ్యాత్మైకత్త్వకం బగు నొక్కఁ డద్వయుఁడు పారాత్మ్యుండు నత్త్రుండు నీ
స్వాత్మాత్మత్వయము వెన్నకితమ్ము పదార్థావ్యవసాయంబునన్. 369

ఉ. కొందఱు నాస్తికావన నిరంతరవిత్పథయంబు వచ్చి యీ
చందము బొందనేర కట నక్త్రము పైడి ప్రతిత్తి పుచ్చు నం
చందురు తద్విపాదము మహాత్మ్యరతాత్మకమైన పాపఫం
బిందు వచింపరాదిది పరేశ్వర మర్త్యవిధ్యర్థవాదముల్. 370

ఉ. కొందఱు సూర్యలోకములకున్ జనుచుందురు కొంద రీశ్వరున్
జెందఁగఁ బోవుచుందు రని సిద్ధులు ధూమము నర్చిరాదులన్
జెందిరవిన్ సుధాకరుని జేరుదు రంటకు గూర్చుమాటలే
పొందవు జీవముక్తుని ముముక్షువు పొందు స్వతంత్రితన్నిటన్. 371

ఉ. కొందరు సూర్యలోకమునకుం జనుచుందురు ధూమమార్గులై
కొందరు స్వర్గలోకమునకున్ జనుచుందురు నర్చిరాది సం
స్పందితులై ముముక్షు లగువారలు కర్మలడించి నీశ్వరుం
జెందుదు రయ్యెదే నిజము సిద్ధము సిద్ధులకెల్ల కేంద్రమై. 372

ఉ. కొందరు సూర్యలోకములకున్ జను జీవులఁగాంచి వీరలే
ప్రుందిన మర్త్యు లంచు కొఱమాలి వచింతురు తత్త్వవేత్త లీ
చందము వాసనాసహితసంస్కృతి గాఁగ నెఱింగి దేహినం
స్పంద తమోవిదూర మగు స్వర్గము గాంచు నటంచురి సిద్ధులై. 373

ఉ. మానవుఁడై జనించి నిజమాయను దాన్స్వకపోలకల్పిత
జ్ఞానము నేర్చి యీప్రకృతి సత్త్వము నీశ్వరరూప మంచు లో
కానకుఁ జాలెనో యప్పుడుగాని పదార్థ యథార్థగాథలన్
దా నయిపోయి చూడఁగలదారియె తోఁచఁగలే దొకింతయున్. 374

ఉ. సోదెలు చెప్పువారి కడుసూక్ష్మవిధానమె "మెస్మరిష్టు" లా
మోదమునన్ గ్రహించి పరిపూర్ణులఁ బోలె యదృశ్యవిద్య మ
ర్యాద భవిష్యదర్థముల నారయుచుందురు యోగపూర్ణ వి
ద్యాదయితాస్వరూపమున హాయనముల్ పదునాల్గులోకముల్. 375

సీ. సన్న్యాసు లున్న విజ్ఞానసాధనమహా
సంపత్తి నాత్మ లేశంబు లేదు
విద్వాంసు లున్న ప్రావీణ్యలావణ్య సం
భరిత జితేంద్రియత్వంబు లేదు
ధనికు లున్నను జీవితవిధానమునను మ
ర్యాదయు దానధర్మంబు లేదు
వక్తలు నున్న ప్రపత్తిశాంతాన్విత
ప్రాభవోపేతవర్తనము లేదు

ఆ. కడుసువేదాంతశాస్త్రార్థ గరిమ యున్న
నిర్ధనంగపరిత్యాగసిద్ధి లేదు
కాన చెట్లున్న ఫలములు లేనియట్లు
పుణ్యశూన్యులు మోక్షంబు పొందలేరు. 376

* భక్తుఁడు *

ఉ. బుద్ధుఁడు పెద్దకాలము ప్రబోధమతిన్ దప మాచరించి స
ద్బుద్ధిని చద్ది మజ్జిగను బోసి భుజింపఁగఁ జూచి శిష్యు లా
పద్ధతి భగ్నసంస్కరణభావ మటంచును లేచిపోయి రా
బద్ధజితేంద్రియత్వమును బాసె నటంచును నింద సేయుచున్. 377

మ. వ్రతముల్ సంధ్యల సోమపానముల దివ్యత్వంబు రా నేర్చునో
బ్రతుకున్ జీర్ణముచేసి యీశ్వరుని నారాధించి యీసన్న్యాసమున్
హితమున్ మోక్షము వచ్చునో యెటులనైనే నేమి నిశ్శేషశా
శ్వత విద్యుత్ప్రతిభావిభాస మగు నీసత్యాత్మ దర్శింపుమా. 378

శా. ప్రాణాపద్గతి నీవెఱుంగనెడ నీనామమున్ బ్రకటించి వి
జ్ఞానోద్దీప్తత్వము గన్న సిద్ధజల సంభావించు నీ వంశులోఁ
దేజాన్నై భవదీయతేజమున నుత్తేజంబుఁ గల్పింపుమా
యోజన్ దేశము భాగ్యలక్ష్మి కిరవై యొప్పారఁ గల్యాకృతిన్.

చ. ఒక ధనురాధికారి యగు యోగివిలాసములందు చేర్పడన్
బకపక నవ్వి శిష్యు తెడఁబాసిన కొండొకభక్తుఁ డుండి జా
రక వెనువెంట నంటి యలరారఁగ సద్గతిఁ దెచ్చినాఁడు త
త్ప్రకరణముల్ జగాన హితవార్ధిని రత్నములట్లు గ్రాలెడున్. 380

ఉ. భక్తు లటంచు నేఁటిని ప్రసక్తిఁ దలంతురొ వారు సాత్త్వికా
సక్తి నిజానురాగమును జ్ఞానము నేర్చి తపస్సు జేసి యా
వ్యక్తి గడించి కర్మములవాసన డించి జితేంద్రియత్వసం
సక్తిని నీశ్వరున్ దెలిసి చాటఁగఁజెల్లు యథార్థతత్త్వమున్. 381

క. కొందఱ భక్తితృణాగ్రము
నందున గల మంచుబిందువట్టుల వ్రేలం
జెందును తత్త్వము తెలిసెడు
నందాఁకఁ బకిషు కాగ రల్పజ్ఞు లొగిన్. 382

ఉ. కానక పాపలోభమున ఖిన్నమొనర్చిన మంచివానె వి
జ్ఞానము నీచభావులకుఁ గల్గునె నేరక యెంతమంచి ని
ద్యానిలయంబు లున్న జలకంబు పవిత్రజలంబు లిచ్చినన్
గానను పుష్పఁ [illegible]క్కడయెడ కంటకముల్ జనియించు నొక్కెడన్.

ఉ. బాధల నెల్ల నోర్చుటకుఁ బొల్పడవేని హరిప్రసంగ సం
బాధము లాలకింప కట పాపముమోపకు పాటిపొమ్ము యీ
గాథ లగాధము ల్వరను గప్పినశక్తి విధాన ఘోరపా
థోధితుపానులోఁ బడిన యోడనుబోలిన జీవితం బిడిన్. 384

మ. సెలయే ళ్ళుంబెడుచోటఁ బచ్చికలు సంఘిన్నుల్ ప్రియుల్ గల్గుచో
టుల బాధల్ విభవోక్తి భక్తి కలచోటుల్ నిందలున్ వచ్చు శృం
ఖలబద్ధం బిది స్వేచ్ఛ లే దవనిలో గర్వాంధులుగా సాధులున్
విలపింపన్ శ్రమ పెట్టుచుందురు తుదిన్ విధ్వంసుత్రై పోవఁగన్. 385

గా. నీసందేశము యోగమార్గముల నెంతే నియ్యఁగా నెంచినన్
నీసంసార మసార మంచు నెదలో నిర్ధారణన్ జేసి సద్
వ్యాసంగంబుల నేర్చి ప్రాయికము బ్రహ్మానందవారాశిలో
భాసిల్లన్నిజమాడు మూర్ఖులు నినున్ బాధించినన్ మ్రొక్కనన్. 386

చ. చెదరి వివాదమున్ జగిలి చెన్నరిపోయిన భక్తకోటి నీ
పదముల యోగశక్తిని ప్రశాంతమతిన్ జడబుద్ధి మాన్చి యా
హృదయకవాటముల్ తెఱచి యీశ్వరరూపకళాప్రసక్తి చే
కదిపి సమాధిలో నిలిపి కాంచఁగఁజేయుము విశ్వరూపమున్. 387

సీ. కొండపైఁ గూర్చున్న గురునిజాడ యెఱింగి
భక్తుండు నీశ్వరుఁ బడయఁ గోరి
పడరానికష్టముల్ పడిపస్తులను తీసి
యెట్టటో కొండపై కెక్కఁజూచు
ఏనాఁటికైనను నానాప్రయాసాల
శిథిలమై గురుని దర్శించి మ్రొక్క
ఆగురుం డతనిప్రేమానురాగము జూడ
కొండపై నేలకుఁ గూలఁద్రోయు

గీ. అయిన విడువక గురుని పాదాంబుజముల
క్రాలుచు నెగఁబ్రాకి మఱల భక్తింపు కొండ
నెక్కిపోవును ప్రేమ చేకిత్తెట్లు
అట్టివారికె సాయుజ్య మబ్బుగలదు. 388

చ. ఎవరు నిజానురాగమున నీశ్వరునిం గని భక్తితో జపం
జపమును జేసి జ్ఞానులయి స్వార్థము ద్రోసి సురున్ భజించి త్రో
వ వదల కంతరాయములు బాసి ప్రవృత్తికిఁ దెత్తురో యదే
యవనికి మార్గదర్శకమతాకృతి వెల్గుచునుండు నారయన్. 389

ఉ. మంచిదొ చెడ్డదో కలము వ్రాసెను వ్రాఁతకుఁ గాగితంబు న
క్కించుచు వాఁడు వాముకళి నేర్చి యమూదిని నట్లు పాడి రూ
పించును నీవు నీగురుని కీగతి లొంగి నిజానురాగ రా
గాంచితమైన నీమఱుగుఁ గాంచియుఁ జాటుము నీరహస్యమున్. 390

గీ. కురులమాటున సౌందర్య మిడికి యుండు
రాత్రిచాటు ప్రభాతంబు గ్రాలుచుండు
మేఘములలోన మెఱపులు మెలఁగుచుండు
భక్తి తెరయందు గలఁడు నీశ్వరుఁడు గంటె. 391

గీ. శిష్యుఁడే క్రీస్తు శిలువనే సెను తెగించి
నల మహాత్ముఁడు శిష్యుఁడు హంతకులకు
ప్రాణముల నిచ్చి నతని కాపాడినాఁడు
మతము ధర్మంబు భక్తుల పైని గలదు. 392

ఉ. సేవలు జేసిచేసి ఫలసిద్ధిని గాంచక మోనపోయి యీ
జీవిత మెట్లు సార్థకముఁ జెందునో యన్న నితాంతభీతి నా
నావిధ తార్కికప్రవచనంబుల ద్రోసి నిజాత్మతత్త్వ సం
భావిత లక్ష్యమందు భగవంతుని గాంచి తరించు నీవుగన్. 393

* త్యాగము *

గీ. ఐహికాత్రిక లబ్ధికై వ్యథలు బడఁగ
జ్ఞానరాజ్యానకై శ్రీమల్ కాంచవలదె
రాళ్ళదెబ్బల నోరింట రంగొనంగు
బాధలనుబడి భక్తుఁడీశ్వరుని గాంచు. 394

సీ. బౌద్ధుల వైదికవాదు లోడించి దే
శము వెళ్ళగొట్టించి చంపినారు
మాహమ్మదీయుల ప్రాణాలు క్రైస్తవుల్
క్రూరసైన్యము యుద్ధాలఁ దీసినారు
జరథుస్త్రు లధినివేశంబుల స్థాపించి
తీర్చి శైవుల కడతేర్చినారు
యూధులు పరమతబోధకులను బట్టి
కుత్తుకల్ రంపాలఁ గోసినారు

గీ. ఇట్టి మతమతాంతరవధ లెన్నొ కలవు
ఆమహారక్తపాతాల కాగకుండ
నేఁగి యేసు రీది మృతికి జో మ్మిచ్చినారు
వారివలె జ్ఞానసభ నిల్పవలయు మీరు. 395

ఉ. కొందఱఁ జంపినారు మఱికొందఱి నాఁ డురిదీసినారు సీ
కొందఱఁ గొట్టినారు తెగి కొందఱఁ బట్టి బహిష్కరించి రీ
చందము నొందఱిన్ వధలు సల్పినవారి తదేకదీక్ష స్వ
చ్ఛందవిహారమున్ మతవిచారము మానఁగలే దొకప్పుడున్. 396

సీ. భక్తియే ముక్తికిఁ బరమమార్గం బని
బోధింపఁ బ్రెక్షామఁ బొడిచినారు,
శాంతియే సతము నీశ్వరతపం బని చెప్ప
జనఁగ నేసుక్రీస్తుఁ జంపినారు,
విశ్వాసమే పరమేశ్వరుండే నని
తెలుప మన్సూరు నురిఁ దీసినారు,
ప్రేమయే నీశ్వరధామంబు వేఱు లే
దన్న త్రైలీవెన్నుఁ దన్నినారు,
గీ. ఇట్టి శాంతిపాతకు లెంద ఱెంద రిట్టు
లావదల ముస్లిగాన్థుల నాడఁబడిరి
మొహారము కృష్ణైదులా శైవబుద్ధయుగము
లరసిరేనియు సాధులవ్యథలు తెలియు, 397

సీ. ఈజ్ఞానమును నేర్చి యీశ్వరుఁ దర్శించి
ప్రాణాలపై యాస వదలినారు
ఈభక్తి నర్థించి యింద్రియాటవిఁ ద్రుంచి
యిహలోకవాంఛ వర్జించినారు
ఈరహస్య మెఱింగి యీర్ష్యలఁ గడతేర్చి
జీవితంబును బూదెఁ జేసినారు
ఈతత్త్వమును నేర్చి నీతిని నెదగూర్చి
యీరేడులోకాలఁ బోరినారు
గీ. ఈమహాయోగమార్గంబు నెఱిఁగినట్టి
వారిచర్యలె వేఱు సంసారఘోర
వారినిధివార లున్న దుర్వారవైరి
వారములఁ గూల్చి సాక్షియై వరలుచుంద్రు. 398

శా. జ్ఞానము చాటుమాటునను సాధనఁ జేసిన చిక్కుఁగల్గ దీ
జ్ఞానము వెల్లడించుటకు సాగిన సాగను సాగనీయ రీ
మానవు లష్టకష్టము నవమానములన్ శిల నేసినట్లు మీ
మేనులఁ జీల్చివేతు రని మే లనువారలె మాకుఁ గావలెన్. 399

గీ. ధాన్య మెదజల్లకుండఁగా ధాన్యరాశి
బడయఁగా లేరు; నాఁబ్రాణీవాననలను
జిమ్మఁగాలేదు నిప్పు వేసినఁగాని
త్యాగమునగాని మోక్ష మేలాగు వచ్చు. 400

వ. కావున:—

శా. జ్ఞానులతీరు మీరు తిరగల్లను గాన్గల రాళ్ళ రోళ్ల మీ
మేనులు బెట్టి యాడినను మే లని బొమ్మకణాలు రాల్ప కీ
జ్ఞానపథంబుఁ దెల్పుఁ డడి కా దనువారలె వచ్చి నేర్చుకో
బూనెద రష్ట మీవ్యథలు పోవును పోవును కారుచీఁకటుల్. 401

గీ. ఇటిజ్ఞానంబు తెలిసినయట్టివారు
ప్రాణములపైని యాసలు వదలివేసి
త్యాగములఁజేసి జ్ఞానమర్యాదఁ దెలిసి
బోధ చేసిరి యూరూరుఁ బోయి తిరిగి. 402

చ. జగమున కేది హేతువొ నిజంబుగ నేరును చెప్పలే రవే
నిగమములై మతంబు లయి నిర్భరదాస్యములై క్రమంబుగా
మిగిలిన జాతి జీవనపుమేరువు దండమె గూల్చివైచె నీ
పగిది తుపానులన్ సుడులపా లయి దేశము నొడ్డుపోయెడున్. 403

శా. విద్యా లేదు కళాప్రపంచమునఁ బ్రాభవ్యంబులా సున్న సం
వేద్యం బైన నిజాత్మతత్త్వకలనావిస్ఫూర్తి విజ్ఞానమై
శస్యంబుల్ గగనార్థముల్ ధనము రాజ్యం బ్బ్రసంస్కార సం
పాద్యంబుల్ మృగతృష్ణ లింక మనకింకంబుల్ వ్యర్థాభారముల్. 404

ఉ. రాజ్యము లావలేము పరరాజుల నాఁడు జయించలేము నా
రాజ్య సుఖంబులన్ బడయు భ్రాంతియు లేదు ప్రపంచభాగ్యముల్
పూజ్యము లింక మాకుఁ గలపూజ్యత యేమి ప్రపంచమందు ని
ర్వ్యాజ్యము నైన జ్ఞానపథమందె కృతార్థత యున్న దారయన్. 405

ఉ. ఏది నిజానురాగ మది యేది స్వతంత్రత భ్రాతృలార ! వి
ద్యాదయితాస్వరూప మని నాఁటి భారతమాత నేఁడు బా
ష్పోదయనేత్రయై పలుకుచున్న దదే యెలుగెత్తి దాస్యసం
పాదిత శృంఖలావివశభారము దింపఁగ లేరె యొక్కరై. 406

సీ. రోదసీకుహరాలు మ్రోయఁగా జయభేరి
శరవాహినుల మ్రోలఁ దిరుగునాఁడు
శిరములు మెట్లుగాఁ జేసి స్వర్గముదాఁక
ఘంటాపథంబులు కలుపునాఁడు
వెండికొండను గంగ వెలిమల మరలించి
వసువులఁ బండించి మసలునాఁడు
ఆసేతు శీతాద్రి నవతరించి కళాప్ర
పంచాన కీర్తి సాధించునాఁడు
గీ. భారతీయమహామహోజ్జ్వలకళాంక
మెచట దాగెనో మేఘాల నిరికిపోయి
నేఁడు జాతీయగీతికానీకవిమల
కలశపాథోధిస్వచ్ఛమై కాంచవలదె. 407

మ. కులశీలంబులు రెండువస్తువులు నీరాకున్ లక్ష్యమున్ వానిలో
కులమున్ జూచిన శీలమేగునెడ సంక్షోభంబు వచ్చిల్లు వి
వ్వాల హింసావనథంబు జీవిత పదార్థగ్రంబు త్యాగంబులోఁ
గల దామర్మమనువ్యా నిశ్వరజగత్ కల్యాణమున్ గూర్పఁగన్.
శా. గోషా యంచును స్త్రీల మంచు నగరిన్ గూర్చున్నవృక్షా లనన్
బోషింపంబడుచుందు రందులకె కాంభోక్తి మనుష్యత్వమే
యోమన్ జ్ఞానము నేర్చి నేర్పుదురొ యీయువ్విన్ బ్రదీపించి యా
యోమన్ ధన్యులు పూర్వధర్మముల నుద్యోగించిరన్ మాదిరిన్. 408
ఆ. గ్రీసుయుద్ధంబునందు టర్కీవధూటులు
లశ్వములఁ బోలెఁ దోడ్పడి యరుల గెలిచి
నిలిచి జయభేరి వాయింపఁగలిగినారు
లేనిచోఁ జచ్చియుందురు గోషానగళ్ల. 409

— జీవుఁడు —

చ. జడములు రెండుకా నొకటి ఛాయ; మఱొక్కటి వస్తు; వందు క
న్పడు సదసత్పదార్థములు నైజముగాఁ దెగిపోయెనేని జీ
వుఁడు జడభావమున్ వదలిపోవును విత్తును వీఁడు మొక్కకై
వడి ఫలసిద్ధివాసనలు పర్వెడు తేజము వచ్చు నాత్మకున్. 410
ఉ. కొందఱు పూర్వజన్మమని కొందఱు పాపముపుణ్యమందురా
చంద మెఱుంగనేర కొకసారి జనించిన మృత్తి రెండుగాఁ
జెందును దాని నొక్కెడఁ జేర్చుట కెవ్వరివల్ల గాదు ని
ష్పందనిరీహానిర్వృతనిపాతములన్ జడజన్మకర్మలన్ 411
ఉ. జ్యోతిషు లంద్రు మానవులు చచ్చిన చచ్చియు నుర్విఁ బుట్టుచుం
డ్రీతము లైన కర్మఫలరీతి వహింతు రటంచు దైనికుల్
భూతలమందు మృత్యుహతిఁ బోయినవారలు నొక్కసారిగా
నేతురటందురీ ప్రళయ లీలసమానమె యేరుచెప్పినన్ 412

శా. ఆలోచింపరు మూర్ఖమానవు లవిద్యాభ్రాంతి విశ్వంబుఁగా
నాలోకింత్రు ముసుంగుచీఁకటి ప్రఫాధ్యాసంబు లీరీతి వి
ద్యాలంకార రసాత్మకం బయినవ్యాఖ్యానంబులోఁ దోఁచు నా
నాలక్ష్యంబులఁ బుట్టుచచ్చు తనువున్ జన్మాంతరంబే గదా.

ఉ. పాపము పుణ్య మంచుఁ బరిపాటిగఁ జెప్పెడుమాటలందు నీ
చూపు పదార్థవాదములఁ జూచుచునున్నది భేదమోదమా
దాపరమార్థవాదము పరాపరమైన త్వదాత్మ మోక్షపున్
రూపము దాల్చదేని యది రూఢిగ పాపము వేరయున్నదే. 414

ఉ. ఊహలు వానిలోఁ గలుగు నున్నతమార్గము నున్న యున్న సం
దేహము బాయకున్న మఱి తేరుట యెట్లని తోఁచెనేని నీ
దేహమునందు జీవుఁ డను తెల్వియు స్వప్నములందు నీవు నీ
మోహనవిగ్రహంబుఁ గని పోల్చఁగలేవొకో నీరహస్యముల్. 415

ఉ. చావును పుట్టుకన్ గలుగు సత్యమునేరను చెప్పలేరె యీ
చావును కాలవాహిని వెనన్ గలిగించుచు నున్నమార్పు జీ
వావనథంబు యోజనశతాధికమై భయదంబుఁ గూర్చు నీ
తావు రథాంగమట్లు నిరతంబుఁ బరిభ్రమణంబుఁ గాంచెడున్. 416

శా. ఏదోదారిని త్రొక్కిపొమ్ము తుద కేదేదో తటస్థించు నా
మోదంబో వ్యసనంబొ దానికయి నీబుద్ధిన్ వితర్కింప కా
పాదింపంబడు నెల్ల యేవిధమునో వచ్చున్ బ్రయత్నించితే
రా దీయర్థము కర్మబద్ధము ఘటప్రారబ్ధ మీభోగముల్. 417

శా. రాలున్ చెట్టులు జీవరాశులు జడప్రాయంబు లౌ వస్తువుల్
కాలోద్ధూతవహిన్ మరల్చి యెపుడో కల్యాణసంధాయకా
ఖిలంబైన మనుష్యరూపములు ప్రాప్తించున్ దదత్యాంత ర
శ్రీలావణ్యపదైకతత్త్వగతి నిశ్శ్రేమంబు నందించెడున్. 418

చ. జగ మది మాయనాటకము జచ్చుటొ పుట్టుటొ యన్న నీమహా
విగతగతాగతం బయిన వేదనలందు ఫలంబు లెవ్వరున్
దెగి వచియింపలేము మఱి తీరనికర్మఫలాప్తిబంధమే
యగునెడ మోక్ష మెప్పు డది యబ్బునిదేని ప్రయత్న మేటికిన్.419

ఉ. తప్పకొనంగలే మెచట దాఁగిన నొష్టను నున్న కష్టముల్
తప్పవు కాలగర్భమున దాఁగొనియుండి భవిష్యదర్థముల్
చెప్పెడిదేమి జ్యోతిషులు చెప్పిన బెంగకెగాని వానిలో
ముప్పులు పోవు నొక్కతపమున్ దొలఁగించును కర్మబంధముల్.420

శా. ప్రాప్తంబంచును కొంద ఱాడుదురు కర్మంబందు రాకొందఱున్
బ్రాప్తాప్రాప్తము లేగుచుండును ఘటపాత్రస్థమందందు రీ
సుప్తిన్ బోలెదు జీవితంబునను నీశోకంబు లేలా హాతాత్
తృప్తిన్ గల్గెదు నెండవానలటు నీస్పృష్టిన్ గతం బేమిటో. 421

చ. కడలితరంగవేగమున గట్టునుదాఁటి ధరిత్రి మ్రింగఁగా
వెడలునుగాని కాల మటు వీఁగఁగనీయదు ఘోషపెట్టు మ
ర్త్యుఁడు కబళింపఁజూచునటు రోదసికాని హాతాశుఁడై వడిన్
బుడమి కి రాలు కర్మఫలమున్ విధి చద్దును దాఁటవచ్చునే. 422

మ. నరజన్మంబున కెన్నొబాధలు ప్రధానంబై వ్యధన్ గూర్చు నే
పరమార్థంబును లేదు వాంఛలు సముత్పాతంబులై వచ్చు నా
మరణం బావల జన్మకర్మ కలదో మాయించునో చెప్పలే
రరయన్ జచ్చెడివారు బుట్టుటకు నేలా యిట్లు వాదింతురో. 423

శా. ఏదో చావని వస్తు వీతనువులో నెచ్చోటనో యున్నదా
భేదగాత్రైక్యకమౌ రహస్యమును నిర్భేదించి బోధించువా
రేదో యల్ల సుషుమ్నలో కనుఁ డటం చేమేమొ సూచింతురా
వాదంబందు సుషుమ్నఁ జూపవలదా బ్రహ్మంబు తానొటకున్. 424

ఉ. జీవుఁడు నిండుదేహమునఁ జేప్పుడి యుండెనొ లేక వట్టిమి
థ్యావృతమైన క్లేశముల నారడిఁ జెందుచునున్న వాఁడొ తత్
భావభవాభవం బయినపద్ధతులన్ మరణించి పుట్టఁగా
నేవిధమైన వస్తువున కీ యగచాటులొ చెప్ప రెవ్వరున్. 425

ఉ. జీవుఁడు తిరిజన్మలోఁ జేరు నటంచును జెప్పుమాటలం
దేవియొ కొన్ని వాస్తవములే కలవైనను జీవనిర్ణయం
బేవిధిఁ జేయఁగాఁగలము జీవుఁ డెవండొ నెవండు జన్మజ
న్మావిలకర్మబద్ధుఁడయి మాయ మునుంగెనొ కానఁగావలెన్. 426

ఉ. జీవుఁడు పుణ్యపాపములఁ జెందఁడు కర్మలు ఛాయమాత్రమై
భావమునందు మార్పు పరిపాటిగఁ బెట్టి నశించిపోవు వి
ద్యావనధంబులైన మహిమాస్పదమందు మనస్సు జేర్చి నీ
తావున నీవు నీతెలివి తప్పక దే యమృతంబు ముక్తియున్. 427

చ. అది హృదయానుషంగ మగునట్టి యథార్థము దృష్టిగోచరా
స్పదములు దానినుండి వెలువడ్డవి మిథ్యనుబోలి మాయలో
మొదలు పునాదిపెట్టి తనముందర మోహనరూపవైఖరిన్
కదలుచు జీవసాక్షిఁ బొడఁగాంచెడు వ్యక్తి యదే యెఱింగినన్. 428

—— రాగము ——

చ. మధువును దాఁపి త్రావి మఱి మైకమునన్ దెగ వాగువాని వా
క్మధుర సుధారసంబునఁ బ్రకాశితమైన నవీనగాన మా
వధికుఁడు లెక్కసేయకల పాటలలోని కవిత్వ శిల్ప మె
ట్విధిఁ గననేర్చునో యటుల విశ్వముగా నిను గాంచు మన్నిటన్.

చ. అది మధుపంబు సంపెఁగలయందు మధూత్త్వము లేదటంచు రా
దది మధుసేవకుల్ మఱిఁగి యక్షతశూత్త్వము గాంచె వాసనా
స్పద మహనీయవైభవ రసప్రతిపాదకదివ్యశాంతి నె
మ్మది బడయంగఁజాల దది మానసికంబు స్వతంత్రభావమున్. 430

చ. శలభము దీపమున్ గని ప్రశాంతరసానుభవంబులో మహా
సులభమునైన దివ్యఫలశోభ వహించెద నన్న సూఫిచే
కలవరమంద దీపకళికాకలనంబున ప్రాణ మిచ్చి యా
విలయము ప్రేమపాశములఁ బెట్ట యదే వినుపించుఁ జూచితే. 431

శా. వేళాకోళము జేయ నంటి విభవత్ప్రేమైకపాశాల రా
గాలాపంబులచే నచేతనహృదాగారాల ద్వారాలు నీ
కేలన్ దాళము వేసెదే యిది మహా! క్లిష్టంబు యీముళ్ళు నీ
రేలన్ విప్పు స్వకీయగానకలనన్ రే పన్నదే యున్నదే. 432

ఉ. వాదము లాడియాడి పరవంచనలన్ దెగసాగి జ్ఞానమ
ర్యాద నశించ జీవితమహత్తరభాండము నేల మోది యా
మోదము బాసిపోవుటకుఁ బుట్టితివా సరిగాదు నీ మనః
ఖేదము తెంపులేని దది క్రిందగు నీ సుర ద్రావు మీయెడన్. 433

ఉ. ఓకవి! నీవు నూత్నము మహోన్నతభావము లేవొ వ్రాయఁగా
వ్యాకులమొందుచుంటి వది వ్యర్థము నీకలమందు భారతీ
శ్రీకలనం బయాచితవశీకృతరీతి రచించు రాగ గం
గాకనదుజ్జ్వలంబయిన కాంతులు సంధ్యలమేళవింపగన్. 434

శా. యోగంబుల్ జపముల్ తపస్సులును సంధ్యోపాసనాది క్రియా
త్యాగంబుల్ భవదీయసత్యమున ప్రాధాన్యంబు గానేర వా
రాగోన్మాదక మద్యభాండముల నంప్రాప్తంబులై యొప్పు ద
ద్రాగంబుల్ విడనాడి నీ వనెడు తత్త్వంబర్థి దర్శింపుమా. 435

ఉ. ఈయెల జవ్వనంబు నిముసించెడు వెన్నెలయందు బెట్టి మై
రేయముదాఁగి మైకమున రేపును మాపువిలాసలాస్యహా
లీయత వెన్నుఁబూవ నడలింపక ప్రాక్స్వమె లేచి నీకళా
ధ్యాయము ప్రేమ పాకములయందు ముగించుము సంతసించుచున్.

శా. రక్తంజేరులు పాఱుపోరు హాలముల్ రాగాల కేదారముల్
ముక్తాభంబులు పండభక్ష్యములగా మోసెత్తజీవాణుకా
వ్యక్తిన్ విశ్వైకకుటుంబ మేర్పడెడు నవ్యంబాస్తికాభాస సం
సక్తిఁ బంధము మోక్షరూపమమృతాక్షయ్యంబు గావించెడున్. 437

శా. కాషాయాంబరధారివై తివి మహాకళ్యాణ రాగాంచి త
ద్వేషంబైన వివేకమున్నదను సందేశంబు చాటింతువా
యోషారత్నము పానపాత్రినిడు పీయూషంబు నాశించి గీ
ర్భాషాపాదరజంబు మ్రొక్కెదవు నీ స్వర్గంబు నిక్కంబొకో. 438

ఉ. ప్రేమను నిల్పి రాధతన ఱెప్పమరల్పక శూన్యమందునా
నామహితాకృతిన్ దగిలి నాధునికన్నులఁ గాంచెనట్లు నీ
వేమి తలంచితే యదియు నీవనుకొన్నది చూఁడవచ్చు రా
వేమినిజార్థమున్ చదువవేమి ప్రభాతములంటు దాగముల్. 449

చ. అభము శుభంబునేరని నిరాశయమాయకమైన ఫక్కి నీ
యుభయ జగంబులున్ మెఱసి యుజ్జ్వలకాంతిరస స్వరూపసా
రభమును దాల్చి ప్రేమజలరాశినిద్రచ్చి యమూల్యరత్న స
న్నిభ మహానీయబ్రహ్మపద నిర్వృతివచ్చు సుధానమగ్రమై. 440

ఉ. మాయను నీవు దెచ్చుకొని మాయను నీవు తొలంగలేక మె
న్నోఁడి యగచాటులం బడుచునుంటివి చాలు స్వయంకృతాపరా
ధాయతమైన యీనిశి నధఃపతితంబును జేసివేసి మై
రేయము దిక్ప్రభాతనమరేఖల దాఁగె గ్రహించు తోషివై. 441

ఉ. నిజములు కొన్ని చెప్పుటకు నేర్చినలోకము సమ్మదించు నా
నిజములు దాచివేసి యవి నిందిత వాగ్రచనాచమత్కృతిన్
ప్రజలకుఁ జూపఁగావలసె భావము విప్లకబ్రహ్మవిద్యయే
విజనదరీగిరిశిఖర వీథులు లెస్సఁగఁ దోఁచెఁ జెప్పఁగన్. 444

—• ఉ ప దే శ ము. •—

చ. నరకము స్వర్గమన్నది జనప్రకరంబులు పాపపుణ్యముల్
పౌరయఁగ రాజకీయములఁ బోలెను నీ యధికార మెచ్చ టె
వ్వరికి కురింతురే రుధిరవారిధి మానవుఁ డొక్కనావయై
తరఁగలఁ దేలిపోఁగలఁడె తార్కికుఁడై జడబుద్ధి వీడఁగన్. 443

గీ. పట్టెడన్నంబు దొరికిన పారవేసి
తట్టెడన్నంబు గైకొనఁ దలఁచెదేల
లభ్యములుహాని పేరాస లాభహాని
పాదధూళిని నెత్తిపై ప్రామికొనకు. 444

చ. వసుధను సూర్యుఁడే తిరిగి వచ్చునో సూర్యునిచుట్టు నీమహా
వసుధయె చుట్టివచ్చునో ప్రపంచపు విద్యలు చెప్పలేక యా
కసమును చూచుచున్నవివి కావికనైన మహానీయ మీశ్వరా
వసథము చెప్పుటెట్లు రసవాదము లెన్నిటినేర్చి వచ్చినన్. 445

శా. ఏండ్లా! క్రిందకు జారిపోయినవి యెన్నేండ్లైన నీ విశ్వమున్
కండ్లారన్ గనుచుండ జవ్వనము శృంగారంబు రూపించు నీ
యిండ్లున్ వాకిళులందకత్తెలు స్వతంత్రేచ్ఛావిహారక్రియల్
పండ్లంబండిన చెట్లగా ననుభవింపన్ రావు నానాఁటికిన్. 446

ఉ. ఏటికి వామమార్గములు నింపులు సొంపులు కూర్చిచెప్పి నా
నాటికి పుణ్యలోకమును నాకము చేయుచు వింకసేక నే
నాటికిఁ జైన పుణ్యగతి నాకము లక్ష్యముజేసె యయ్యయో
కాటికిఁ గాల్పఁజాచి యొకకీర్తికంబుఁ గీటకమై లోకమున్. 447

మ. అపవర్గం బనిశంబు సేయుటకు సన్మార్గాభ్యాసమున్ సేయు నీ
కృపణత్వంబునకున్ శమార్జనము లేదేలేమి నెవ్వండు నా
శ్రుపదానాది తపస్సమాధులను సంయోగించి కావించినన్
అపవర్గంబును జేరఁజేరవు స్వతంత్రాప్రకల్పంబులన్. 448

శా. వేదాంతంబని కొండ కీశ్వరజగద్విభ్రాంతి వాదంబులోఁ
బ్రావంబుంచియహంబు మోక్షములకున్ బాధ్యమ్మనచ్ఛక్తి సం
పాదింపన్ జనకేమి పొల్లుపదమున్ వల్లించి మోక్షయం
జాదారిన్ బడి మోసపోయి పయిగా నార్తుంగదా శిరులన్. 449

మ. తపముల్ చేసి స్వర్గసంతుష్టులై దివిని సంచరించు వారుండ రే
తపముల్ సేయక సాధుసేవ భజనాద్యంబుల సమ్మిశ్రమే
మపవర్గంబు గ్రహింపనుంటిమి మాకి ధ్యానంబు ముఖ్యంబు త
త్కృపయే బంధవిముక్తిహేతువను తృప్తిన్ గొందఱున్నారిసీ. 450

ఉ. సాధనఁజేసి చేసి నిజసంగతి నేరకమున్గడై మహా
గాధలఁజెంది యైహికము గాంబరతత్త్వము మార్చి ధర్మసం
బాధకమైన ధూమపథపద్ధతిచెప్పి నిషిద్ధజీవితా
రాధనఁజేయఁబోకు మదిరంబు సుధామధురంబు బోలునే. 451

చ. జడములతోడ సామ్యములు చాటుచు పోయిన లాభమేమి నీ
జడతనుబాసి యీశ్వరుని సన్నిధి భక్తిరసార్ణవంబులో
పడవనుబోలె పోవ్రచును పాపము నీవమానీయ గాన మే
ర్పడఁ గత్వదీయజీవమను పాత్రము బద్ధలుకాక పూర్వమే. 452

ఉ. రాగల మంచిచెడ్డలను రావలదన్నను రాకపోవు త
ద్యోగము జన్మకర్మముల నున్నదలంచును జెప్పుచుందు రే
లాగయినన్ జడప్రకృతి లక్ష్య జయంబులు గావ యా
రాగమునందు భంగపడరాదు తపస్వి స్వతంత్రుండనన్నిటన్. 453

ఉ. ఎల్లరు కోరుచుందురు సతేంద్రియుండైన మహాఫలంబులం
దెల్లరు పొందిరేని యది లేదిది యు మోదముం గూర్పంజాల దీ
యుల్లము-రాని వస్తువున కివ్విధిఁబాఱను వచ్చెనేని కా
జిల్లఁగ కొత్తవస్తువుల చింతనొనర్చు జడత్వమేర్పడన్ 454

ఉ. తాను నిష్కృష్టజీవనవి తానములన్ జెడవచ్చు నన్య నె
వ్వానిని పాడుసేయుటకుఁ బాల్పడరాదు వధూటులందు నే
దేని మలీమస బహునభీష్టము నుంచినవాఁడు రౌరవా
ఖ్యానమహాగ్నిలో మునిఁగి తేలఁగలేఁడల కోటిజన్మలన్. 455

ఉ. మీరు వచించుస్వర్గము లభించిన నచ్చటి చారుసృష్టికీ
వారము స్వర్ణసౌధపరివారము సుందరవస్త్రకామినీ
కారణమైన మోహ మనుకారవికారము కొన్నినాళ్ళకున్
జారిన బంధమందు దిగఁజారెద రేటుడి తప్పనేర్చునే. 456

ఉ. నీకొలబద్దతో జగము నీరధి కొల్వఁగఁ బోయెదేల యా
లోకనయంద మూఢసిక లోపము లేల సమర్చుకోవు; ఆ
హా ! కులవర్ణితంబులను నచ్చనగాయలు జేయనేర్చు వి
ద్యాకలనంబు నేర్చుకొను మయ్యది నీ వను వ్యక్తి నుండెడున్. 457

ఉ. నీ వనుకున్న దివ్యమహనీయపదంబులు స్వర్గలక్ష్మికిన్
గావు పదార్థవంచనలఁ గాంచి రహస్యవిమీలితంబులై
కేవల కల్పనాస్పద వికీర్ణకలాపకృతప్రవృత్తి నా
నావిధవస్తుసంగమ వినాశనమైన విముక్తి నిచ్చెడున్. 458

ఉ. నీవలె సౌఖ్యవాదములు నేర్పినమేమును జెప్పనేర్తు మా
భోగ్య పదార్థసంపద సుఖోభయదం బయి స్వప్రయోజనా
భావమతిప్రదం బయిన సంధక్రమాంతరశాంతిసిద్ధికిన్
త్రావలమందు లోబడి మతంబు హితంబు పరిత్యజింతునే. 459

ఉ. నీవును మేము నొక్కటనె నిమేష్టపదే కనుమంటి మందులో
నీవు జడస్వభావమును నింద్యము లైన నిషేధవస్తువుల్
కావలె నందు నైహికము కామ్యములన్ విడనాడి యందు నం
భావిత మైనతేజమును బట్టుము నిష్ఠను వమ్యో దన్నిటన్. 460

ఉ. ఆసవమున్ వధూటియు విహారవిలాస సవిత్రటాకసం
వాసిత సౌధపంక్తి పరివర్తిత గానక సైకసాధనో
పాసిత భాసమానములు ప్రాయము పోయిన నందమయ్యెనా
యాసలు నీరసంబు లడియూనలు భగ్నమనోరథంబులున్. 461

మ. మధువున్ మానము మాని నీశతము నిమ్నత్వంబులున్ యోగికిన్
విధియున్ బెద్దనిషేధమున్ గలవిగా ద్వేషింపరా దందు రా
పథమున్ జెల్లు నదే గుణత్రితయముల్ వర్జించినన్ గాని యీ
యథముల్ నేరరు తత్త్వమార్గము విశుద్ధార్థంబులన్ గాంచఁగన్. 462

శా. ఎన్నో ప్రాణము లెన్నొ జీవులు ధరిత్రీగర్భమం దేరు నం
దున్నారో మఱి లేచిపోయినవో యేమో చెప్పఁగాలేము మే
మన్నన్ జీవికి శాశ్వతత్వమును విద్యాతత్వమున్ నేర్పి ని
చ్ఛిన్నం బైన పథంబు గూర్చుటకు నద్దిన్ జూపు మెల్లప్పుడున్. 463

ఉ. పెద్దమెలుంగు రాలుపక పేరుకముల్ పెకలించునట్లు లీ
మొద్దులు కూయుచున్న నవి మోక్షమునొందుట యెప్పుడో యటం
చద్ది స్పదగ్గమై యనలమందు జడత్వము వాసెనేని యా
ప్రాప్తము స్వకీయతేజ మవరోధము జెందని శాంతి వచ్చెడున్. 464

మ. ఉపవాసంబు తపస్సమాధి జపసంకీర్తనాసక్తి యధ్యాత్మత
త్త్వవిచారప్రతిపాదకం బయిన దివ్యజ్యోతిస్సు వీక్షింపఁగా
నుపయోగంబులు కావు జీవుని శరీరోన్మాదముం మండి లా
గి పరబ్రహ్మనుగాఁగ నెన్నఁగను యోగంబు ప్రేమను వీక్షించెదున్.

ఉ. జ్ఞానము నిశ్చయంబు తెలిసి కర్మల డించి తపోయశక్తి ని
ర్వాణసుఖంబు జగత్ప్రియము గుణప్రతిపాదకమైన వేఁకటిన్
ధ్యానముఁ బోలెఁ బోకడము భావవిభూతిలిత బ్రహ్మతత్త్వ మిా
వేనను తెల్పితెమ్ము సతేంద్రియముల్ గనుపించునట్లుగన్. 466

—* మానవుఁడు *—

చ. అణుమయ మీప్రపంచకము నందవి మారెడి మనుష్యరూపమై
యణువులచే గ్రహింపఁబడి యన్నముగాఁ బురుషుండు వానిలో
నణఁగిన స్వస్వరూప మపుడన్ గ్రహింపను నామహాత్ములో
తన మహనీయమైన స్వపదంబును గాంచు నదే విముక్తిగన్. 467

ఉ. సాధనఁ జేసిచేసి తనసంగతి నేరక పెద్దకాలమున్
గాధలఁ జెంది పూర్వకృతకర్మల బాసెడుత్రోవఁ గాన క
య్యో! ధనదారలన్ మఱఁగి యుర్విని బాసి నశించిపోవు నీ
బాధలు నెన్నినాళ్లు బడవచ్చునొ భ్రాంతిని తన్నుఁ గానకన్. 468

ఉ. ఈశ్వరు నేలకో వెదకెదీ వతఁ డీనచరాచరంబులో
శశ్వదనూనతేజమునఁ జక్కఁగఁ గన్పడుచున్నవాఁడు నీ
విశ్వము వాఁడె వాఁడె మహవిశ్వము గావున చింతలేదు నీ
శాశ్వతమానవత్వ మరచాటున నున్నది దానిఁగూర్చుమా. 469

శా. ఆలోచించెద వేల నీ ప్రతుకులో నత్యంతకల్యాణ వి
ద్యాలావణ్యము గల్గుకోస్వముఁ గాయజ్ఞానమే కీడిదె
జ్ఞాలోకింపఁగ నేయు దైవ మనుమాయాహా నేయఁగాఁజెల్ల దే
వేళన్ వ్యక్తిఘటించు మానవము కుద్భిన్నారవిందంబుగన్. 470

శా. అదిగో ! సంతతక్రమాక్రియంబుల నిబద్ధాసక్తి వర్తించు సం
పదలన్ పర్యవసాన మెయ్యదొ ఫలాభావంబు వర్ణింప ద
గ్గది కావ్యింపదు కాని నానావిధముల్ కర్మానుగుణ్యంబులై
కదియున్ గావున మానవుండు విధి ధిక్కారింపఁగానేర్చునే. 471

శా. నక్షత్రంబులఁ బుట్టుమానవుల తన్నక్షత్రసంచారమే
సాక్షాన్మానవజీవనాటకముగాఁ జ్యోతిష్యముల్ వ్రాసిరా
దీక్షన్ మర్త్యుఁడు కీలుబొమ్మ యగుచో దివ్యత్వమున్ వ్యక్తి సా
పేక్షంబై జను బంధమోక్షములు మృద్వీధుల్ వితర్కించినన్. 472

ఉ. మానవుఁడై లిఖించునది మంచిరసాస్థితివాఙ్మయంబు వి
ద్యానవకావ్యపద్ధతుల నందఁగవచ్చును గాని బ్రహ్మవి
జ్ఞానపరంపరం బయినసంగతి దానికదే స్ఫురించి యా
నా నని వచ్చి చెప్పును పరాపరమర్త్యరహస్య మారయన్. 473

ఉ. మానవజన్మ మంచి దని మాటికిఁ జెప్పుచునుండ్రు గాని యా
మానవజన్మ కెన్నియవమానము లున్నవి ముప్పు లున్నవీ
కానల నెల్ల దాటి కుతుకంబున బంధమువాసి వాసిమై
జ్ఞానపథాన నీశ్వరుని గాంచినఁగాదె కృతార్థు లాప్రజల్. 474

—* గురువు *—

గీ. రామునకు వశిష్ఠుఁడు బలరామకృష్ణు
లకును సాందీప్రుఁ డారసూల్‌స్వామి కరయ
గేబ్రియలును విద్యనేర్పి రాకీలు తెలియ
లేనివారలు జ్ఞానంబు లేనివారు. 475

గీ. బోధకునిబట్టి జ్ఞానావబోధమైన
శక్తి యేర్పడుచుండు స్వశక్తి వలఁ
నేమహావిద్య రాఁబోవ దెవ్వరైన
ఆర్యయును నేర్పవలసె నధ్యాత్మవిద్య. 476

గీ. ఎవరిశిష్యులు ననురాగ మెసఁక మెసఁగ
ప్రాణముల నిచ్చి మతము కాపాడినారొ
ఆమతంబులె నాదర్శ మయ్యె ధరణి
తక్కినవి నిమ్నలోకాలఁ ద్రొక్కఁబడియె. 477

చ. అల మనుసూరు నేనె హరి నంచు వచింపఁగ నాఁటిరాజు వి
హ్వలమతి కూడదంచు కబు రంపెను గాని మతంబు మానలే
దలిగి నృపుండు వాని నురియం దిడె కాని యతండు బ్రహ్మగాఁ
బలుకుట మానఁడయ్యె నదె భక్తిస్వతంత్రత నాత్మశక్తియున్. 478

—* నింద్యులు *—

చ. నిజములు చెప్పినప్పు డవి నింద్యములైనవిగా గ్రహించి యీ
ప్రజలు వివాదవీచికలపా లయి నేరక కుమ్ములాడుచున్
రజమయిపోదు రాతెఱవు గానక నీస్వపదంబు ముక్తినిన్
విజయ మొనర్చునట్లు ఫలవిశ్రుతి గాంచుము తప్పకుండఁగన్. 479

చ. గజము పలాయనంబులను కారణకార్యము మిథ్య లన్న నా
నిజము స్వయంప్రభావులకు నేర్పెడుపాఠమె కాని లోకమం
దజగరలక్ష్యభక్ష్య మకనాశనస్వలాభము మాటుచేసి యీ
ప్రజ మిష లల్లు వానిని ప్రపంచము మెచ్చెడు వాస్తవంబుగన్. 480

ఉ. మావిషయంబు చెప్పెదను మాపుదు రేపును నిందసేయు మీ
భావము మార్చికొండు హరిభక్తి నిగన్న తపస్సమాధిలోఁ
ద్రోవ నెఱింగి యానెపముతో పరమాత్మను గాంచి రేని మా
తావును జేరుకొందు రిఁక దాఁగొనఁగా తిలమేది రోదసిన్. 481

మ. గురులన్ భక్తుల నిందజేయుదురు పుర్గుంబోలు దుష్టాత్ము లా
మొఱుగుం గుక్కలవోళ్ళు కట్టుటయె నేమో పెద్దకార్యంబు గా
దరయన్ దీక్షముజచ్చుపుర్వు లన దహ్యం బౌదు రాధ్యాత్మత
త్త్వరహస్యం బగుశక్తి చూపినఁ గులధ్వంసంబు గావింపదే. 482

ఉ. భగవంతుం డొకమానవాకృతిని సంభాషించి సాష్టాంగ మొ
ప్పఁగఁ గావించుఁడ టంచు దేవతలతోఁ బల్కన్ 'అజాజీ' లొగిన్
జగడం బాడెను పూజ్యుఁడే నని యదే సైతానుగా వాని మా
ర్చి గురున్ మార్కొనువారు పాతకులుగారే యేకళల్ నేర్చినన్.

ఉ. క్రీస్తును గన్నతల్లి పరికింపఁగ శంకరుఁగన్నతల్లి జో
రాస్తరుతల్లి యార్షకులరాశిని గాంచినతల్లు లెల్లరున్
నిస్తులపుణ్యశీల లవినీత లటంచును పావు లాడినన్
వాస్తవ మందు వారిగుణవర్తన చెప్పక చెప్పు పూతమున్. 484

—* అన్యాపదేశము *—

ఉ. బంధము మోక్షవాంఛ నిడవచ్చును మోక్షము బంధవాంఛ నం
బంధము పెట్టుకోదు భవబంధము వాసినవారు వాంఛ గా
వాంఛలమున్నెలో వెలుఁగువారము ముక్తికరానుభూతి ని
ర్బంధము లేని యాయమృతరాశి యశేషమును ముంచు చేయెడన్. 485

చ. నరకము స్వర్గమున్నదని జనప్రకరంబులు పాపపుణ్యముల్
బోరయఁగ రాజకీయములఁబోలెను నీయధికారి చెప్పె చె
న్వారు కికురింతు కిరుకిరవాన్ని మానవుఁ డొక్కనావ మై
నరకము స్వర్గవిభులఁ గనన్ జనునే యని సంఘటించినన్. 486

గీ. చిత్రలేఖకుఁడా! నీవు చిత్ర చిత్ర
మైనబొమ్మలు వేసి వ్యాఖ్యాతి నకును
పొందుచున్నావు గాని నీ బొమ్మవేసి
చూచుకొనవేమి నీలోని సోయగంబు. 487

చ. కవితను నీవు చెప్పెదని గర్వము జెందుచునుంటివేమొ యీ
కవిత చరాచరప్రకృతికై మొనరించెద రేసుముంబు నీ
కవితను జూచి నవ్వును పికంబు కుహూ యని వెక్కిరించు ను
త్సవము కళాప్రపంచ మని చాటును మానసికంబు నెచ్చెలీ! 488

శా. ఆలోచింపుచు త్రాళ్లుపేనుచును భూమ్యాకాశమధ్యంబునన్
వ్రేలాలన్ జనుచుంటి వక్షకునిగా విశ్వంబు నీ చైదముల్
వేళాకోళముచేయు నం చెఱుఁగవో విభ్రాంతి విజ్ఞానికా
బోలన్ జూచెదవా! జడప్రకృతి మున్ బోనాఁడు మేనాఁటికిన్. 489

శా. మైరేయంబును ద్రుప్పిబోఁడి యొసఁగన్ మైకానవిశ్వంబు శృం
గారాగారముగా వినోదమతివై గానంబు గావింతు వ
య్యా! రాగాలు విశోకవాటముల ప్రత్యూషానఁ గున్ జేసి నీ
తీరున్ దప్పిన చాటు కాలనిహతిన్ విస్మృతిన్ బోరాడఁగన్. 490

ఉ. కోకిల కంఠమెత్తి తనకున్ గలగానరసంబు యాగి కా
లోకనమైన తన్మధకళిలోఁ గలపన్ దలపెట్టెఁగాని యా
మ్రాకు చిగుర్చుదాఁకఁ దనమాధురియేరుటతోడ పాతి చీ
కాకు వదల్చు నంచు తన కాకలికాస్వర మాపచ్చునే. 491

—* హంస *—

శా. ఆధారాదికచక్రపట్కమున సోహంనాదపాఠంబు వి
ద్యాధుర్యంబుగ పాడనేర్చునెడ బ్రహ్మేశంబు రూపించు నా
నాధికారకర తమోనివృంతవిగళన్నాదంబు పోకార్చి జ్ఞా
నాధిక్యంబగు తేజ మేర్పడును బ్రహ్మానందవారాశి యై. 492

శా. హంసన్ బైకి మరల్చు నా తెరవు సంధ్యావ్యాహ్యాత్ముల్ దోఁచఁ బ్ర
ధ్వంసాభావము ప్రాగభావ మనుచున్ దర్శించు తల్లక్షణో
త్తంసంబైన నుపాధితేజమున ప్రత్యగ్లీనమై కుండలిం
హింసన్ బాపి సుషుమ్నలో వెలుఁగు నూహించున్ గళాలోకమై.

శా. హంసన్ జక్రములందు దిప్పిన రహస్యం బాసుషుమ్నాంతరో
త్తంసంబైన వెలుంగు వచ్చి నిశిలో దాగొన్న జీవస్వరూ
పాంసన్ గాటుకపట్టియున్న మతి నత్యంతంబు త్రైగుణ్యావి
ధ్వంసంబున్ బొనరించుచీకటి ప్రభాతంబట్లు మాయించుచున్. 494

ఉ. హంస సహస్రశీర్షంబు హృదయంబునఁబట్టి సుషుమ్న నెట్టియు
త్తంసతరేచకం బెసఁగ ధారణయం దలపూరకంబుతో
హంసను చక్కఁబెట్టి తనయంతము లయంబగు దృష్టి నిల్పి వి
ధ్వంస తమోనికృంత నిశితంబగు సిద్ధిగనవచ్చు సృష్టిగన్. 495

శా. ఈహంస న్నిటలంబుపై నిలిపి తత్సృష్టిన్ సహస్రారమం
దీహావృంతము తెంపివేసి యజపాదిన్నాదముల్ మోగియ నం
దూహన్ మార్చుట సంశయమార్గమున తేజోద్ధారకంబైన ప్ర
త్యాహారంబు హఠంబు వచ్చునదె ప్రాణాయామమై సూక్ష్మమున్.

శా. హంసన్ శ్వాస మరల్చి యాతలఁ బ్రునం బాలక్ష్యభావంబు ను
త్తంసం బైన సుషుమ్ననాళమున చైతన్యంబు సంధించి వి
ధ్వంసాపాప్తి సహస్రమం దెగయు నాదం బందు గీతార్థముల్
సంసక్తిన్ వినిపించు కిన్నరవధూ సంగీతగానంబుగన్. 497

ఉ. సోహము హంసనాదమున శోభితమై యలరేచకైక సం
దోహము పూరకంబున నధోముఖమై జని యోగచక్రముల్
కూహకమైనమార్గమునఁ గూడి సహస్రముదాఁక లేచి యూ
వాహనఁ దెచ్చి కుంభకమువంక మరల్చు సమాధిసిద్ధికిన్. 498

శా. ఈషట్కంబును గానుగెద్దువలె నెంతే దిప్పు నీహంసయం
దీషన్మాత్రము మార్పువచ్చిన గళన్మూత్రాంత్రిలో నీరు త
త్పాషాణంబులఁ జిందుకై వడి ఘటప్రారబ్ధముల్ పోయి ప్రా
గ్దోషంబుల్ హరియించుపూరకముతోఁ గుంభించఁగాఁగల్గినన్. 499

శా. ఆషట్చక్రములందు హంస నటు బాహ్యాభ్యంతరంగంబులం
దీషద్రేచకపూరకంబులను నెంతేఁ దోఁచు వృద్ధి క్షయా
ద్వేషం బైన రథాంగమీతనువు నుద్వేగంబు గొంపోవు నా
శోషన్ మార్చి సుషుమ్న లో వెలుగుతురున్ శోధింత్రు కుంభించుచున్

ఉ. ప్రాణము లైదు చక్రచయ మాఱు శరీరకళాప్రపంచ వి
జ్ఞానములైన జాగ్రత మనస్సు స్వప్నమాయను సంచరించు ని
ర్వాణసమాధి జీవజడభావములన్ విడిపించు నందు గీ
ర్వాణులు కీర్తిగీతములు పాడఁగ వాసన లేపు సిద్ధుఁడున్. 501

ఉ. చక్రము లాఱు రేపగటి చాలు శరీరరథంబు తీర్పు ని
ర్వైకప్రధాన హంసయను పగ్గము లుంచి సహస్రపద్మ సం
ధిక్రమమైన సోహమ రతిన్ రవిగన్న వికాసమొందు నా
విక్రమమున్ సమాధిని పవిత్రతఁ గూర్చును యోగసిద్ధికిన్. 502

ఉ. ప్రాణము మూలబంధమునఁ బట్టి సహస్రముదాఁక నెట్టి యం
దానను వెల్గుచక్రముల నాఱిటి త్రిప్పివకుండలిన్ ద్వినా
ధీనము నౌను నాఫణము త్రిప్పి యదల్చిన కంటిపాపలోఁ
గానఁగ నౌను జీవుని నిగారము నీశ్వరరూపభావమున్. 503

శా. ఆచక్రంబుల నాఱిటన్ దిరుగు నీహంసిన్ విరాజిల్లు త
ద్రోచిష్ణుత్వము నూర్ధ్వమై యెగసి దృగ్రూపంబుగా మాఱి యూ
వాచాగోచరమైన జీవవిషయవ్రాతంబు బ్రహ్మంబుగాఁ
దోఁచుఁ జీవసమాధిప్రాణములలోఁ దోఁతెంచి విశ్వాకృతిన్. 504

శా. వేదాంతార్థము భైషజంబును కళావిధ్వంసమార్గంబులో
రా దేమాత్రము భౌతికం బిదియు నిర్వాణంబు స్వారాజ్య దృ
క్స్వాదం బియ్యది తార్కికంబులను ధిక్కారించు నీతత్త్వమం
దే దివ్యత్వము గల్గుచున్నది మహాంధీభూతరాహిత్యమై. 505

మ. హృదయాకాశమునన్ ఖగోళములు నెన్నెన్నో విడంబించు న
ద్హృదయం బేమిటొ తోఁచ దీప్రకృతియం దేమో వితర్కించు త
త్పదమం దాహృదయంబు లేదు సురలోభాసిల్లు నీహంసలో
నుదయంబై యమృతత్త్వమిచ్చుహృదయోద్యోగంబునూహింపఁగన్

ఉ. ఏరును దాఁటలేరు త్రిగుణేప్సితమైన జడత్వబుద్ధి వం
దారెడు మాయలోఁ దమను దాఁటి పరాపరశక్తి శూన్యకా
సారతటంబునన్ దిరుగు సాధనచేత గ్రహించి దానిచే
ధారణచేసి హంస నవధారుము గాంతువు చక్రషట్కమున్. 507

ఉ. ధారణయందు హంస నొకతట్టున నిల్పి సమాధియందు నోం
కారము పాడు ప్రాణ లయకారము మాటున దాఁగియున్న నీ
చారు సువర్ణరూప మపచారములన్ విడువంగఁబోవు మా
దారి సమాధిజీవునివిధంబు నెఱుంగుము నీశ్వరాకృతిన్. 508

ఉ. ఆరయ బ్రహ్మరంధ్రము సహస్రము గాదు శరీరకోశ మా
గారము ముక్తకంఠ నయగారము వీడినహంస యోగికా
కారము దాల్చిపోవు నధికారము వచ్చును దానియిక్క నీ
తీరు నెఱుంగ కీతనువు తెన్నువరోధము సేయు టొప్పునే. 509

ఉ. ఈ యజపాజపక్రమము నేరు నెఱుంగరు దీనియందు పూ
జాయసమాకంబయిన చాలోక టున్నది దీనియందు మై
రేయముకన్న మైకమగురీతి ఘటించెడు కుంభకంబులో
నాయువుపట్టు కుండలిసహస్రము నెట్టినవచ్చు చిత్కళల్. 510

ఉ. పాదము మూలమంట కుడిపాదము నేరుగనెత్తి హంస త్రై
పాదికమైన నాళ్ళను నుపాసన జేసి సుషుమ్న కుంభకా
పాదనచే మహోదరముపట్టి కలంచి తదేకదృష్టి హం
సోదయమా తెఱంగుదయమొం దతితీక్షను జూతు వీశ్వరున్. 511

ఉ. ఆయువు చిన్న దందువ శతాధికవత్సర ముండు త్రోవ యీ
కాయము సిద్ధి కాఁగలుగు కల్పము హంస సుషుమ్నఁ బెట్టి మై
రేయము బోలు నాయమృతరీతి సహస్రము నందు లాగి హం
పీయపథస్థజీవిత విస్తీర్ణతఁ బాయుము సిద్ధి వచ్చెడున్. 512

ఉ. నాలుగువాళ్ళ జొమ్ముకొనసమ్మను జేర్చి విరాళిఁజెంది యే
జోలికిఁ బోక శాంతమతి సాక్షికచు సోహము పాడి తేనియా
చాలున నుండె కొట్టుకొనఁజాలను దాఁటిన చక్రిషట్కము
దోలి మరల్పగా నవి మహోన్నతి నన్నదు జీవగేహమున్ 513

—* నీవు *—

ఉ. ఆదిని నీవె యిప్పుడు ననాదివి నీవె చరాచరాత్మకా
పాదిత మైనసృష్టియు నిపాతనితాంతపదార్థరూపవి
ద్యాదయితాద్వితీయంబగు నజాండము నీవె నిజంబు నీనవో
న్మాద జడానుభూతి పడనాఁడుము బంధము నాసె దాయెడన్. 514

ఉ. నీవు నిజంబుగా హరివి యీశ్వరరూపుఁ డవవ్యయుండ వం
చీవు నెఱింగి యాయెఱుక నేప్రకృతిత్వము బాసి వేరుగా
భావనఁ జేసి చూచునెడ వ్యక్తిగతింబుగ నీవు దోఁచు నా
త్రోవయె తన్ను తా నెఱుఁగురూఢి యదే యమృతత్వమిచ్చెడున్.

ఉ. నీవును నీవుగా నెఱిఁగి నీ వయినట్టి తెఱంగులోన నీ
దేవునిఁ జూచి యాదివిని తేజముతోడను మేళవించి నీ
భావము మార్చి లోకపరిభావిత దివ్యపదంబునందు నీ
స్థావర మున్నదన్నపదనందున నిన్ గను మచ్చటచ్చటన్. 516

శా. నీమైశ్వర్యము నీమహావిభవమున్ నీవెంటరానేర దీ
మాయన్ వీడి మరెందు బోయెదవు నీమార్గంబు నూర్ధ్వావర
ప్రాయంబైనది నిమ్నలోకనిచయావాసంబుగా నున్నదా
యీయామా సెవ్వరుఁ జెప్పలేరు మఱి నీయర్థంబు వ్యర్థం బగున్ 517

ఉ. ఎందుకు నీవు పుట్టితివి యేమిగడించితి వింకమీఁద నీ
వెందుకు నుండఁజూచెద వదే మృతి కోరలు విప్పియున్నదో
యందుఁ డహోయి గాఁబ్రతుకుమార్గము చూఁడుము చూడు సృష్టియా
యందమువందు లీనమయి యాత్మ నెఱింగి మృతిన్ జయించుమా.

ఉ. ఇచ్చట నీ వదేపగిది యీశ్వరరూపరహస్యముందు నం
పచ్చయు మైన నీమనసు వాసి యభేదరసానుభూతి కా
వచ్చు స్వతంత్రభావము బాహ్యము లైనవెలుంగులందు నీ
వచ్చపడన్ మెలంగెదు స్వదాత్మ యదే యమృతత్వ మొందెదున్.

శా. ఎన్నోమారులు పుట్టి చచ్చి చెడి యెన్నెన్నోప్రపంచంబులన్
ఖిన్నత్వంబు విచారమున్ గడిపి యేకైకజన్మంబులలో
భిన్నం బై పరివర్తనాటకకళాభిజ్ఞానసంపత్తిలో
నున్నా వీవు నిజంబుగాఁ దెలిసి యేకన్నన్ వృథాపుత్తువే. 520

ఉ. ఆసనముల్ మహామహిత మైన తపస్సులు సాధనంబులన్
గాసిలనేలనీనిజము గాంచిన నీయెడ నీశ్వరుండ వదే
వాసము చేయు నీమరుఁగు వాసిన మోక్షము లేదు నమ్మరో
ర్వాసము జేసి నీమనసు పట్టము లాగెదు కీలెఱుంగుమిా. 521

ఉ. చెప్పము నీస్వతంత్రతను జీవితమందు రహస్య మంతయున్
జెప్పము జెప్పరానివియు చెప్పము చేతనరూపకంబు లై
తప్పులుజేయు జీవతతి తత్త్వ మెఱుంగనివారు తప్పులన్
గప్పఁ బ్రయత్నముల్ సలుపు గాని మహాత్ములు దాయ రెప్పుడున్

చ. ఎవరికి వారు వ్యక్తిపద మేర్పడ నేవొ స్వతంత్రభావముల్
దవిలి రసానుభూతి నమృతత్వము శాశ్వతమైనపేరు నీ
భువినిఁడునట్లుఁగా దివికిఁ బోయినలోపము మార్చరేని త
త్ప్రవిమల జీవితావధి వృథాయగు మందత చెల్ల దెప్పుడున్. 523

ఉ. చెప్పెడుము నీకుఁ దోఁచినది చేసిన చేయకపోయినన్ నిజం
బెప్పుడు మున్నుగొట్టుకొని యేగదు మాయతమిన్ మనస్సు పైఁ
గప్పిన మేల్ముసుంగులు తెగన్ దెగఁగోర్చు మృణాళి కన్నులన్
విప్పక మూసుకొన్న రవి విప్పిన నైవడి విచ్చు చీఁకటుల్. 524

చ. నిజమల యీశ్వరున్ గనిన నిర్గమనంబులు నున్న వెప్పుడీ
గజిబిజి వీడెదో యపుడెఁ గల్గు వెలుఁగు విలాసభాసురో
ద్విజితమనోవికాస మరి నిర్మలశాంతి యఖాతికంబు భూ
రజముగనో నగంబుగనొ రాజిలిముక్తినిఁ గాంచఁగావలెన్. 525

చ. ప్రతియణువందు నీశ్వరుని ప్రత్యగభిన్ననిజాత్మతత్త్వ మా
గతిఁ గనుపించుచుండఁ గుడిఁ గట్టి ప్రవృత్తిని మృత్తికాశిలా
ప్రతిమల నేలఁ గొల్చెదవు బాహ్యము లైన నిమిత్తముల్ మనో
గతములు చేసికొమ్ము తనకన్నను దేవుఁడు లేఁడు నెచ్చెలీ. 526

ఉ. చేయుము చేయఁగల్గినవి చేసినవెల్ల ఫలంబుగాంచఁగా
బోయిన పోవనిమ్ము విధి పోయినరీతిని పోవుకర్మ యే
దో యని వార్యకార్యకల నోజ్జ్వలమై పరువెత్తుదీ నికిన్
బ్రాయికమైన శాంతియుతపాకము లేదు సహించు మన్నిటన్. 527

శా. ఏకాంతంబును నిశ్చలత్వమును సంప్రాప్తిన్ విడంబించు న
ట్లే కొద్దోదినమందు నేర్పడఁగ నెంతేఁ జూచి యాలోచనా
లోకింపందగు యోగమార్గము నిధిధ్యాసాప్తచిత్తంబుతో
నాకాశంబును నాకమున్ సుధయు నధ్యాత్మంబు రూపింపఁగన్. 528

ఉ. ఔనని కాదటంచు పరిహాసకమైన పదంబునందు నీ
మానస ముంచఁబోకు నొకమాటనె గట్టిగ విశ్వసించి నీ
వైన తెలుంగు నీశ్వరునియందు లయంబొనరించి తత్పర
ధ్యాననివీయజ్ఞానరసమం దమృతత్వము సేకరించుమీ. 529

శా. ఎన్నోన్నిమాటులు పుట్టి చచ్చి చెడితిమో న్నెన్నోన్నివిచిత్రంబులం
దున్నానంచు నెఱుంగు దీవు మఱి యీయుష్మాన్ విపన్నంచితే
నెన్నాళ్లైనా ప్రభాతభానుర మహాస్వేచ్ఛావిహారకిరణా
చ్ఛన్నంబైన మనుష్యజన్మ మిపుడే సార్థక్యముం జేయుమా. 530

శా. ఏదోపద్ధతి నాశ్రయించి యది యెంతే నిక్కమం చూరకే
వాదింపం జనకింద్రియంబులను జీవత్వంబు దేహంబు నా
పాదింపం దగు నీమహాప్రకృతిసంబంధంబు పోనాడు ది
వ్యాదర్శంబు ఫలాప్తి నొంది యమృతత్వంబుం దనూహించుమా.

చ. తెలిసినవారు నేర్చి తనతెల్వి నిశ్వరునందుఁ జేర్చి సొం
పలరఁగ మెట్లనెక్కి తనయం దమృతంబును మన్నుస్వర్గముం
వెలుతురుఁ గాంచినారు చెడి వెంగలికై నడి మీనమేషముల్
జలచరభూచరంబులను సాటువులాడుచు పోయె దేటికిన్. 532

ఉ. మానవుఁ డెప్డు పూర్ణుఁ డనుమాట నిజం బని నమ్మఁబోకుమా
మానవదృక్పథంబు జడమార్గము నీశ్వరునందుఁ జేర్చి వి
జ్ఞానసమాధిలో తెలివిఁగన్న తపస్వి కృతార్థుఁ డామహా
స్థానరహస్య మీనసేడు తాళములోఁగల దర్థపేటికన్ 533

ఉ. నమ్మకు నేరి నెల్లరను నమ్మి నిజమ్మున నచ్చెనేని వ్య
ర్థమ్ముపవిత్రజీవితము గాలనివారల ప్రేమవమ్ము లో
కమ్ము స్వలాభ మందెనను కావునఁ జెల్లుమృగాలతోడ స్నే
హమ్ము గడించి డించి "ఫరహాను"నికై నడి బుచ్చుకాలమున్. 534

చ ఇదియొక నాటకంబు ప్రజ ప్రేతెర స్వీయచరిత్రఁ బాడుచుం
తుద మొదలేమొ నేరక నధోగతిపాలయిపోవుచుండిరే
సదనము బాసివచ్చిరొ పరిశాంతమతిన్ దలపోయరా మహా
పథ మిదె యిందె నిల్చెదవు స్వర్గము మోక్షము వేరయున్నదే. 535

చ. బ్రతుకు దినాలు నిక్కలి నెపంబుల బాధల శోకమోహనం
గతముల రిత్తవుచ్చెదవు కాలము కావలెనన్న వచ్చునే
మతిని మరల్చి మోవ మనుమార్గము సృక్షేమమందు బెట్టి త
త్స్థితిని త్వదీయమర్మముని గాంచుము నీశ్వరుఁ డంచు నెంచుచున్.

ఉ. కాగితముల్ కలంబులును గాదఁ కెనొన్నతపాలుఁజేసి ది
వ్యాగమముల్ లిఖించినవి యాగతి నీవు తపంబుఁ జేసి వి
ద్యాగమనంబుచేతఁ బడయం దగు నీ వను బ్రహ్మతత్త్వసం
యోగము ముక్తి యెల్లరకు నొక్కటె సృష్టిజడత్వ మారినన్. 537

చ. విధియు నిషేధముల్ త్రిగుణవిహ్వలమైన ప్రపంచవాంఛలం
దధిగమనంబులై వెలయు నందు నిజం బగుశాంతి లేదు నీ
పథమున నీశ్వరప్రకృతిపక్షతులన్ విడదీసి తేని నీ
కధికము నీచ మన్న వొకటైన గనంబడ దేది కాంచినన్. 538

ఉ. వట్టివి కల్లబొల్లులు ప్రపంచకవాఙ్మయమందు చేరుటన్
బెట్టి రచించినా రవి వివేకమతిన్ విడనాడి నీవు నీ
యట్టి యథార్థరూపమును నాత్మగనిల్పి స్వరూపనిర్వృతిన్
గట్టి చలింప కెట్టెదుటఁ గాంచుము నీయపవర్గతేజమున్. 539

ఉ. ఏమిటి మాయ లేని దది యేమిటి యేటికి యుక్తివాద మ
య్యా మహిమాస్పదంబయిన యోగము నీవనుజీవవస్తువున్
క్షేమహితుండవై పడసి దివ్యపదంబున శూన్య మన్నదే
యేమియులేదటంచు నిదమిత్థ మటంచును గాంచు మీశ్వరున్ 540

ఉ. ముక్కలు కావ నాత్మ యని మోదుకొనన్ బనిలేదు నీవు నీ
చక్కి తపస్సమాధిని విచారణఁ జేసి రసాత్మకంబునౌ
ఫక్కి స్వతంత్రమైన దది స్వర్గముఁ గాంచును లేనిదేమొ పెన్
జిక్కులరౌరవంబులకుఁ జేరును దీనికి వాద మేటికిన్. 541

ఉ. గాథలు కట్టివేసి తనకంటె పరోక్షము నైనవస్తు వే
బోధలనైనఁగాని వినఁబోకుము సర్వము నీవుగాఁగ సం
బోధనఁ జేసి యాతెలివి ముందు వెలింగెడు వెల్గులోన నీ
సాధనపూర్తి చేసిన నసాధ్యము నిన్ గబళింప దేవియున్. 542

తే. పాట పాడుచునుంటివా పరులు వినఁగ
నీకు నీ వేల పాడి ధ్యానించవోయి
ఎవరిపాట వారికి వినిపించ లేదు
పాట తనజీవచరితనే పాడుచుండు. 543

మ. గుడిలో లింగము జంగరూపమున సెకున్ దోఁచు వెన్నాఁడి బ్రము
క్కడి పాషాణముఁ గాఁగఁ జూచు విచలాకారంబు విభ్రాంతులన్
బడ శంఖంబును వేణునాదకలనన్ వర్ణించ నీగుండె వె
ల్వడ నిస్సాణముఁజేసి చాటునిజమున్ బ్రహ్మాండముల్ మ్రోయఁగన్

ఉ. నెత్తిని బాదుకొన్నటుల నిర్ఝరి నేల తరంగమాలికన్
మొత్తును సైకతాన నొకపాంతను గళ్లుగ దీర్చు వానిలో
నుత్తమముల్ ప్రభాతముల నోర త్రికాలముఁ జెప్పు నందు నీ
చిత్తము ప్రస్తరించునెడ సిద్ధుఁడ వయ్యెద వాత్మశుద్ధిగన్. 545

ఉ. ఏపనినైనఁ జేయు మది యెప్పటికైనను పైకివచ్చినన్
బాపముఁ జెందరాదు పరవంచనయందు స్వశక్తి జీవితా
రూపము మాసిపోవు నపురూపమహత్తరయోగమార్గ మి 546
ధ్యాపరతంత్రమైన స్వపదంబు జితేంద్రియ మైనదారయన్.

ఉ. జాగ్రతయందు స్వప్నమును జాగ్రతయందు సుషుప్తియున్న నీ
యుగ్రతనూవికారవిభవోజ్జ్వలమైన స్వశక్తియీశ్వరా
నుగ్రహమైన నీతెలివి నూల్కొనఁబట్టి సమాధి చూచినన్
నిగ్రహమై శరీరమున నిద్ర జనించును గాంతు వీశ్వరున్. 547

ఉ. దేవుని జూచుటన్నదొక దీక్ష మహామహనీయమైన వి
ద్యావిభవంబుగాదు తను తాను గనుంగొని తానెయైన యా
తావున దేవునిన్ నిలిపి తత్త్వపథంబున సోహనాద సం
భావిత తేజమున్ బడసి బంధము వాయుట గొప్పమాటగున్. 548

చ. బయలను నీతెరన్ దెరవ వచ్చిన శూన్యములోన నత్పదా
ర్థయుత మహామహాశ్రితరంబగు వెల్గు రసాత్మకంబునై
నయనములందు దోచును నవాహతమందెడు జీవశక్తి నా
రయఁదగు లక్ష్యలక్షణపరంబగు నీ శ్వరరాజ్య మాయెడన్. 549

శా. ఈ జన్మంబున రానిజ్ఞానము మఱే దేజన్మలో వచ్చునం
చే జాడన్ వచియింప నేర్తురది యెంతే నిక్కమో కాదొ మి
థ్యాజాలంబులఁ జిక్కినూహలనిధి ధ్యానంబు వర్జింతు రే
తేజోరాజితమైన యీ బ్రతుకులో దివ్యత్వమూహింపుఁడీ. 550

ఉ. ఆకసమట్టులీశ్వరుఁడు నాత్మయఖండమున ద్వితీయమై
లోకము వర్వెనన్న నిజలోపము దేవిదొ చెప్పఁబోరు మూఁ
డేకములేసితే యొకటికేనియు స్థానములేదు ముక్తియిం
కేకరణిన్ లభించు నిటులేటికి యుక్తులు వన్నుచుందురో. 551

ఉ. కొందఱు పంచభూతముల కొంపశరీరము పాంచభౌతిక
స్పందితమై నశించునని బల్కుదురయ్య దెశూన్యవాద మా
చందము నిక్కమైనఁ దన సాధనచేత మనస్సు నీరుగా
నందుత్వదాత్మ యీశ్వరుని యాకృతి దాల్చును శాశ్వతాప్తికై.

ఉ. కారణ మొక్కటిన్ మఱియు కార్యము నొక్కటిగాదు కారణ
స్ఫారగుణత్రియైకసదసత్ ప్రతిపాదక నామరూప వి
స్తారఘరాప్రపంచక పదార్థము లీశ్వరజీవ వస్తువుల్
వేరులుగావు తత్ప్రకృతి విశ్రుతి వేరయి తోఁచుచుండిరన్. 553

ఉ. సత్తును చిత్తు మోదసహజంబులు నాత్మకుఁ గల్గెనేని యా
పత్తుఘటించు దుర్నియములు ఫక్కి-గుణాత్మకమైనదన్న నా
సత్త్వము శూన్యవాదమున నించు నిజప్రతిపాద తత్త్వమా
యెత్తునఁ బోవుచున్న దిఁక యేమిటి ముక్తి మనుష్య కోటికిన్. 554

ఉ. భాసురమైన నక్షపది భాషిత దివ్యపథంబులందు వి
శ్వాసము పెట్టి యీశ్వరుని సంగతి చెప్పుటకంటె నా కళా
భ్యాసముచేత నాతని గృహంబును నాతని రూపుజూపి మా
యాసము పాపితంబున నాశను నాశముజేయు టొప్పదే. 555

ఉ. ఊహకుఁ దోఁచితోఁచగనె యుష్ణునఁ జెప్పెడి వెల్లవిక్రమై
రావునున్న స నెట్టఁదన రారుజయధ్వజమెత్తునట్లుగా
నూహాసమర్థనీయమగునో యది కాదను భావమందు సం
దేహమువచ్చు నాజడమతికి మఱి చెప్పఁగలేరు జ్యోత్స్నముల్. 556

ఉ. రేలుబవళ్లు సంధ్యలు నురింబలె చుట్టి పదార్థపంచనో
ద్వేలము కావలెన్ బరచి విహ్వలరూపము జూపుచున్న నీ
కాలము భక్తకోటి లయకాలమువ్యాళములీలబోలు వే
లీలల బాధవెట్టు నవలీలనెఱింగికలంగకేయెడన్. 557

ఉ. అన్నిమతంబులున్ సమములంచు వచించుట పాడిగాదు సం
దున్న నిజాలఁబట్టి పలుతోవలు బోవుదురందు నీశ్వరా
భిన్నని జాత్మతత్త్వపరి విశ్రుత దివ్యపథావలంబ సం
పన్నత హేమవిద్యవలె వచ్చును దానికిఁ బోలవేవియున్. 558

ఉ. నేరచియుంచెదన్నవి యనేకములైనవి కావ్యపంక్తులా
భారము యౌగికంబయిన వాఙ్మయమాతయు నాగమంబు లీ
తీరున పౌరుషేయములు దీర్ఘతగాంచెను నీ రహస్యముల్
నేరిచి నీవుకాదనుచు నీయనుభూతము వ్రాయుమన్నిటన్. 559

సీ. అక్షరనాంకేతి కైకమౌ విద్యల
నెల్లవారును నభ్యసింప గలరు
అవికృతకంబులు నభ్యాత్మ విదులైన
సాధకునకు ప్రపంచకమె చదువు
మేఘాల రేఖలు మెఱపుల చలనంబు
కదలిని సింగారునులు నిసుక
నేల గాలికిఁగ్రోలు చాలును సెలయేళ్ల
వాలును నిజమైన వ్రాతలనఁగ
గీ. వాని చదువుఁడు జగము మిాతోను మాట
లాడుచున్నదిగాఁ బ్రిమోదాప్తి వచ్చు
యాగికంబగు సిద్ధిలో నున్న తెఱవు
కవియె విశ్వంబు విశ్వంబు కవినిజంబు. 560

ఉ. చేసెడు కర్మలందు తన చేతను కానివికూడవేళకుఁ
జేసెడు శక్తి వచ్చునది చేసెడు వాఁడు మఱొక్కఁడన్న వి
శ్వాసమె యీశ్వరుండు నదసత్ప్రతిపాదక బ్రహ్మతత్త్వసం
వాసిత వాసనాస్థపరి వర్తనమే నశింపచు లోకముఁ. 561

ఉ. ఒక్కఁడు పూజసేయుమఱి యొక్కఁడు ప్రార్థన సేయుకానలో
నొక్కఁడు ముక్కుమూసుకొని యుండును వీరలకేమి మోక్షముల్
జిక్కునొ మానునో తపను సిద్ధివహింపఁగ దీక్షజేసి కై
పెక్కిన వాని చందముజితేంద్రియుఁడై కనఁ జెల్లు నీశ్వరుఁ. 562

ఉ. కోకిల కంఠమెత్తి యన కుంఠితగా నరసాప్తి చే రసా
లోకనమైన దివ్య పదలుప్తులనైతము మెచ్చనేయునా
నాకలుపాపహంబయి యనంత రసాస్పదమైన ప్రేమగా
నాకలనంబు నీశ్వరు ననంతునిబాడిన మెచ్చనేయదే. 563

ఉ. భక్తుఁడు నీశ్వరుండు విను పాటలుపాడు మనస్సులోన నా
సక్తిని వాని నీశ్వరుఁడు సంతసమొందుచునుండు దానిలో
ముక్తియు శాంతియున్నదది ముఖ్యము పాటలుపాడి భిక్షముల్
భుక్తి గడించువారలకుఁ బోలదు నీ మహనీయగానముల్. 564

శా. కల్లుం ద్రావిన కామినీవ్రజముతోఁ గన్గ్లోలికల్ క్రీడ రా
జిల్లన్ జేసినఁ బాటపాడిన తపస్విద్ధిల్ ప్రబోధించు వా
రెల్లన్ సిద్ధులటంచు చెప్పెద రిసీ యీ హాప్రపంచంబు సం
ధిల్లన్ ఘాతికమాత్మదూ నెసల మృద్వీధుల్ కదా ధర్మముల్. 565

ఉ. ఈజగ మొక్క లెక్కయె యి దేనిమసానకొ మాఱిపోవు నీ
యోజవినీతు లన్న విమహోన్నత నైతికమార్గ మంచు మీ
యోజనలందు దోఁచును విషాదగబద్ధస్వరాజ్యకాలు క్షి
ప్రాజిత భ్రాంతి జీవసుధభాండము నేలను మోదవచ్చునే! 566

శా. కల్లుం ద్రావిన మాంస మమ్మిన మహాకాలుష్యముల్ చేసి రా
జిల్లన్ వేశ్యలఁ బోలు భార్యల వచశ్శృంగార రాద్ధాంతముల్
జెల్లన్ డబ్బు నురాజ్యగర్వము నదే జీవంబుగానెంచు నీ
యుల్లాసంబు విషప్రవృష్టి వెత నుద్యోగించు నానాటికిన్. 567

శా. కాంతాకాంచనకామషట్కములు వికాంతిన్ విజృంభించు వి
భ్రాంతిన్ జెందినమానవుండు నిజధర్మంబుల్ కులాచారముల్
శాంతిన్ బాసి విచారసాగరనటత్ ఘూర్ఘూర్ణిలావర్త వి
ధ్వాంతాధిష్ఠితనౌకఁ బోలె దిరుగున్ వ్యర్థప్రలాపాంబుధిన్. 568

ఉ. ఏది నిజంబుగా నిలిచి యిద్ధసుఖైకరసానుభూతికిన్
రాదు వచింపరాదు విధిరాయిడి కోఁడి జగంబు బద్ధమై
యేవిధిధానఁ బోవు మఱి యేటికి దీనివిచార మాగళత్
పాదప మట్లు రాగములఁ బాసి స్వతంత్రత నిల్వఁజూడుమీ. 569

సీ. మానవుం డొక యస్థిపంజరబద్ధుండు
కామాదివిషయవర్గముల నెలవు
మేఘాలమెఱుపులు మెలఁగెడుచందాన
దీనిలో తేజంబు తేజరిల్లు
ఆమనస్సత్త్వమహాశక్తి విశ్వంబు
కంపింపసేయు విజ్ఞానగరిమ
జ్ఞానసాధనజీవజడములఁ బరిమార్చి
విశ్వకవాటంబు విప్పివేయు

తే.గీ. అప్పు డీ వెఫ్ఫ్రెసది యరయఁగలవు
జ్ఞానతత్త్వంబు పాఠాలుగాఁగ నేర్చి
యీగతిని జయభేరి వాయించవయ్య
ప్రజలహృదయాలు నీరయిపాఱునట్లు. 570

ఉ. కాన ననేకవృక్షములు కాయుచుఁ బూయుచు నెండిపోవు నీ
మానవు లట్లుపోయి ఋజుమార్గములే మరరాదు లోకవి
జ్ఞానముగల్గియుండినను చాలదు నిక్కము బ్రహ్మవిద్య జ
న్మానకు నేర్చుకోవలయు నవ్యకళానము పారమార్థమై. 571

క. కీకాటవిలో ద్రోణుని
యాకారము నేకలవ్యుఁ డనువాఁ డిడి సు
శ్లోకమతిన్ విలువిద్య ల
నేకము నేర్చె నని భక్తినెఱిఁగించు నెడన్. 572

ఉ. ఎప్పటికైన జ్ఞాన మభివృద్ధినిజెందిన సద్గుణంబులున్
గుప్పలు తిప్పలై పెఱిగి కోవిదులన్ బొనరించనేని సొం
పొప్పఁగ విశ్వరూపములనుండి గ్రహింతురు నిష్టసిద్ధు లీ
గొప్ప సుమీ స్వరాజ్యములకున్ దలఁదన్నెడు సయ్యమాత్వముల్.

సీ. మాయలోపల మహామహిమను దర్శించి
శూన్యంబులో జ్యోతి చూడవలయు
తిమిరంబులో నాత్మతేజంబు గాంచి యా
నెరసులోపలహరి నెఱుఁగవలయు
దేహంబులోకీలు తెలిసియు మనసును
వంచి సుషుమ్న శోధించవలయు
ఊర్ధ్వదృష్టిని పెట్టి యూహించి యా నిరా
కారంబులో నిన్నుఁ గాంచవలయు
తే.గీ. మోసపడి పాత్రములపొంతఁ బోవవలదు
తెలియక జ్ఞానగాథలఁ ద్రెళ్లవలదు
అసలుమర్మంబు మనసులో నరయవలయు
నీవు నీ వైనచోటులో నిలువవలయు. 574

ఉ. జ్ఞానమునందు మానసికసంగతు లున్నవి బ్రహ్మతత్త్వవి
జ్ఞానము నేర్చితేని త్రిజగంబులు నొయ్యన నూపివేయు వి
ద్యానిరవద్యశక్తి గల దందలి నీనిజరూపునందు నే
దో నలువున్న దామసిని ద్రోలిన నీశ్వరుఁ డీవు నొక్కటే. 575

ఉ. జ్ఞానమహాఫలార్థము నిజప్రతిపాదకయోగసిద్ధ వి
ద్యానవసాధనోద్యమవిధానము నేర్పఁ దలంచినట్టి వి
జ్ఞానులు కామముఖ్యరిపుషట్కము నిర్దళితంబుజేసి తా
నైన యథార్థ మందలమనంబులయుం బొనరింపఁ గాఁదగున్. 576

చ. అది హృదయానుసంగమగునట్టి యదార్థము దృష్టిగోచరా
స్పదములు దానినుండి వెలువడ్డవి మిథ్యనుబోలి మాయలో
మొదలు పునాదిపెట్టి తనముందర మోహనరూపవైఖరిన్
గదలుచు జీవసాక్షి పొడఁగాంచెడువ్యక్తి యదే యెఱింగివన్. 577

సీ. అపవర్గమార్గదివ్యాదర్శమైన వి
జ్ఞానసోపానంబుఁ గట్టవలయు
యోగవిద్యానాథనాగారమున మాయ
తెరయెత్తి యీశ్వరు సరయవలయు
ఆత్మజిజ్ఞానవిన్యాసభాసుర కాంతి
శూన్యంబులో దివి చూడవలయు
ఏకాగ్రతసుషుమ్న నెనసిన తెరవునఁ
సోహనాదాప్తని సుస్రిక్కవలయు
తే.గీ. జీవచైతన్యమును మార్చి చిత్త మేర్చి
దృక్కనార్చి నాహోక్మ్యతి జేముగూర్చి
చీఁకటి వెలార్చి జగము నిర్జించవలయు
జ్ఞానసిద్ధుఁడు లోకవిఖ్యాతుఁ డగుచు. 578
ఉ. జీవితమందు నొక్కకరు చిత్రవిచిత్ర వివేకతత్త్వపుం
దోవలుదీసి తేజ మను తోయధిలోపల తేలిపోవు మీ
నావల నీశ్వరుండను ఘనస్థలికిన్ నడిపించి చేరలన్
దావ్రుఁడు నిండుప్రేమను సుధారసధారలో వారి పూరమో! 579
తే.గీ. కర్మవాంఛలఁ జెడక నిష్కామకర్మ
ధర్మనిరతిని జ్ఞానసాధనము జేసి
యీశ్వరుని జ్ఞాని నాత్మ దర్శింపవలయు. 580
తన యభివ్యక్తిగాఁ బ్రతియణువునందు
ఉ. ఏదియు నిల్వలేదు తుద కీగతి మచ్ఛలువర్ధమానసం
వేదరిలేనిదుఃఖముల నీశ్వరు గాంచి తరింపనూహలన్
వేదన లొందు చుక్కెదురు వీడనిరాగి యమస్సు లశ్రిధా
రాధయితంబులై పిలుచురాత్రులయందు లయంబు నొందఁగన్. 581

ఉ. ఇంతులకున్ దరిద్రులకు నీశ్వరుఁ డన్న మతంబు లన్న వే
దాంతము లన్న నెంతొ ముద మంచు హసింతురు భావతాన్త్రికుల్
తంతుల సాలిపట్టువలె దాటఁగ లేరు దురాశ దుఃఖదు
ర్ధ్వాంతభవాంబురాశి నిఁక వంచన యేటికి విచ్చిపోవఁగన్. 583

— తపస్సు —

శా. ఏదో గొప్పయదార్థ మీతపసులో నీ జ్ఞానమార్గంబులో
భేదం బొందకనున్న దీనిజమహిష్ఠానోక్తి నూహింప ది
వ్యాదర్శంబయి జీవరూపమున నధ్యాత్మైకతత్త్వంబుగాఁ
బ్రాదుర్భావము నొందునయ్యది తమిన్ బోఁగొట్టి బ్రహ్మాకృతిన్.

మ. భవదీయం బగు ప్రార్థనార్థములు సివాపంబు లాయీశ్వరుం
డవినాశిన్ బరిహాసపెట్టెడు దయాధ్యాహారముల్ నేర్పఁబో
వు విధానన్ దలపించు నాతఁడు వృథాపూజా ప్రసాదాళికిన్
జివుకన్ బోడు త్వదీయభైక్షుక జరచ్చిత్రాకృతుల్ ఏమువిరా. 584

వ. మున్సుల మదిఁ కబీరగ్నిం బ్రవేశించె ననిన

సీ. ఏశక్తి యాయగ్ని యిసుమంతయేనియు
కాల్చకుండఁగ నార్పఁగలిగె నొక్కొ ?
ఏశక్తి యగ్ని ప్రవేశించుటకు ధైర్య
సాహసంబులు నేర్పఁజాలె నొక్కొ ;
ఏశక్తి యగ్ని నొక్కింతసోకఁగనీక
కవచంబువై వడి గడఁగె నొక్కొ ;
ఏశక్తి యగ్నిమాయించి శాంతిని నించి
కాదంబినులఁబోలెఁ గ్రాలె నొక్కొ ;

తే.గీ. అదె తపచ్ఛక్తిమః "స్నబ్రెహామ" వంటి
పూజ్యు లవతారులకును వాఃపూరు మయ్యె
నని మదీన్ కబీరాష్టి ప్రత్యక్షపఱచె
జ్ఞానసాధకునకును విశ్వంబె వెరచు. 585

ఉ. ఏచదు వెంతవచ్చునొ యదే గతి నూతనవిద్యకూడ నెం
తే చదివింపవచ్చు నది యీశ్వరుఁ జూచినకన్నులతొ నెదేఁ
జూపిన విశ్వరూప మట శోభిలుచుండు తదీయరాశి వి
ద్యాచయ మెంతకావలెనొ యంత గ్రహింపఁగవచ్చు జ్ఞానికిన్. 586

మ. ఒకమారీ నిఖిలప్రపంచచయ సంఘోద్దేశవారాశులన్
జకితాఖిలవివాదవీచికలచే సంక్షోభమున్ బెట్టి యే
ది కళామందిర మేది యీశ్వరునకున్ దిక్సూచికం బేది యే
ది కనత్కాంచనమోక్షధామ మని శోధింపంగఁ గర్జం బగున్. 587

ఉ. మాటలుఁ జెప్పలేని పరమాణువులన్ పడఁద్రిసి వానిలో
మాటయియున్న వెల్గనుకవాటము విప్ప సుషుమ్న దోఁచు నా
చోట ప్రశాంతరాగరసశోభితదివ్యవిలాసవైఖరిన్
బాటలుపాడు చక్రి ప్రణవంబయి కన్పడు విశ్వరూపమున్. 588

ఉ. చేతులు చాచి ప్రేళ్ళపయి చిన్మయదృష్టిని సల్పెనేని నీ
చేతనమందు గల్గు నిజజీవకళాకలితార్థతత్త్వ వి
జ్ఞాతము కొల్వనేర్తు వదె సాధనమా నిరవద్యమైన వి
ద్యాతతియే తపస్సు నమృతాకృతి నీవు తరింతు వన్నిటన్. 589

శా. ఆహా! శూన్యము దీని నొక్కప్రియురాలై నట్లుగా నెంచి నీ
యూహన్ బెక్కువిలాసవైఖరులతో నూరించుచున్నాఁడవీ
మోహం బెంతవిషాదపెట్టఁగలదో ముం దేమి కానున్నదో
గ్రాహాహమాధ్యముదాప్రిమత్తమతివై యీనేల నిద్రించుచున్. 590

—• కలికావతారము. •—

చ. కలిహరణంబు జ్ఞానకళఁ గల్కియొనర్చును గాన దీనికే
యిలఁ "మహాది" యటంచు వచియించె మహమ్మదువారుగాన భ
క్తులు కలికావతారమిపు డొకవ్యక్తి జనించు భ్రాంతిమై
పలుకఁగఁ జెల్లదీశ్వరుఁడు వచ్చుచు పోవుచునుండ డెప్పుడున్. 591

తే.గీ. చెదలు ముదిరినరెక్కలు నొదవుచుండు
చెట్టుముదిరిన బదనిక పుట్టుచుండు
కాలమీరీతి ముదిరిన కలిజనించు
కలిని హరియించువాఁడెపో కల్కిమూర్తి 592

సీ. ఈసచరాచర విశ్వసృష్టి దారుణ
జ్వాలలఁబడి మాడి నమసిపోవు
మానవలోకంబు మహిఁ శూన్యమైపోయి
విజ్ఞాన సత్కళల్ విలయమొందు
ఆవెన్క జనియించునట్టి వారలు జడ
ప్రాయులై యుగముల మునలఁగలరు
ఏనాఁటికో కళాజ్ఞానంబు నుదయించు
నాఁడును గలుగు వినాశనంబు

గీ. ఇట్టులగచాటు లోకానఁబుట్టకుండ
శాంతి స్థాపించు యిహపరసాధకంబు
నైన తత్త్వంబు నాదర్శముగ జేసి
ధరణి పాలించు కలికావతార మరయ. 593

ఉ. ఆతనికిన్ బ్రపంచచయమంతయు జిక్కు మహామతాంతర
వ్రాతము నొక్కటై యెఱఁగు పాడయిపోయినధర్మమార్గ సం
జాతము సంస్కరింపఁబడు జాల్ముఁడునొకలికూలిపోవు నీ
భాతిమరంత దుఃఖములుపోవును భక్తులకెల్ల మేలగున్. 594

ఉ. ఆకలికావతార సముదంచిత జ్ఞానబలంబు మిష్ట మా
యాకలి ద్రుంచి లోకము మహత్తరశాంతి ఘటించునట్లు వి
ద్యాకలితప్రభావటలమైన తపస్సును సాగునట్లు తా
నై కదలించు శాత్త్వికమునైన చలంబు జగంబుమార్పెడన్. 595

ఉ. ఆరణరంగమందు సచరాచరమైన యజాండభాండముల్
దారుణవీతిహోత్రమున దగ్ధముకొంది నశించిపోవు దు
ర్వారమరంతమర్భరపరంపర లాతట నావరించు తత్
ఘోరలయంబు నాపి తనతో నడిపించును కల్కి ధర్మమున్. 596

ఉ. కావున భక్తిమార్గమును గాంచిన జ్ఞానసభాప్రదీప్త సం
భావితధర్మమార్గమె ప్రపంచకమున్ నడిపించు లోకపుం
గోవెలలున్ విరాట్టులును గూలినశించఁగ నీశ్వరార్థ వి
ద్యావిధమున్ మనోబలముదారమహాత్మ్యము గల్గునట్లుగన్. 597

ఉ. ఆకలికావతారకథనారసి యాఖలలీఁగరుంపు న
స్తోక మనీషవాప్రిసె నురుదూపరిభాషను "నిత్మసైర"నం
గాకథకల్కిభాగవతమంచువచించెఁ దెలుంగునంబు నా
నాకలుషాపహంబయిన నవ్యమహామహిమార్థతత్త్వమున్. 598

ఉ. ఆనియమంబులన్ దవిలియావధమందె కహేనెషావలీ
జ్ఞానసభాప్రపంచమును సాధనచే నడిపించె నావలన్
బూని తమస్సు భాస్కరునిఁబోలె వెలార్చి మొహీయదీను బా
ద్దానడిపించెజ్ఞానసభధన్యముగాగ ననంతకాలమున్. 599

సీ. మాపితామహుఁడు తన్మర్యాదపాటించి
బోధించె శిష్యసమ్ముఖమునందు
మాతండ్రి యిది లోకవాంఛాప్రసక్తిని
గలిగించునని నేర్పె జ్ఞానవిద్య
విద్యాప్రకారంబు విశ్వమానవలోక
మీక్షించుతెఱ వెలిఁగించితేను
కలికావతారంబు కథలును మహిమ
హాత్మ్యంబులును జెప్పనైతి రనుచు
గీ. కొంద రడుగుచునుందు రానందముగను
నేను వచ్చెడిదేవో కానింపటంచు
చెప్పుచున్నాఁడ యోగముల్ చెప్పినపుడు
బయలుపడుచుండు కాలగర్భమునఁగలవి. 600
శా. అధర్మంబు పవిత్రమైయమలమై యాదర్శమైయొప్ప ధా
త్రీధామంబు ప్రవేశపెట్టి నిజయోద్దిష్టిన్ విడంబింపఁగా
సాధుల్ భక్తులజ్ఞానపాశకుల రక్షామార్గమున్ గూర్చు త
న్నాథుం డాకలికావతారి మనకున్ వర్తించు సర్వస్వమై. 601

—• ఆశ్వాసాంతము •—

ఉ. జీవరహస్య మీశ్వరుని జేరెడుత్రోవలు మూసివేసి దు
ర్భావపరంపరం బయిన వామపథంబులు జూపుచున్న యీ
వేవెలుఁ గొక్క రాక్షసిప్రవీణులసైతము మోసగించి మై
కా వని బెట్టి కన్నులకు గంతలు కట్టెను పీట్లువేయుచున్. 602
క. ఈ సూఫీవేదాంతము
భాసుర విజ్ఞానతత్త్వపథ విశ్రుత వి
న్యాసనముల్లాసము సము
పాసితముక్తి ప్రదంబు భక్తుల కిలమిన్. 603

తే.గీ. దీని జదివినవిన్న విజ్ఞాన గరిమ
కర్మములు నీతిభాధల కలుషచయము
రాగరోషాదు లుడుగు విశ్రాంతికలుగు
నిత్య కళ్యాణములు గూర్చు నెవరునించు. 604

—• మంగళమహాశ్రీవృత్తము •—

మబ్బుల నెమిళ్ళవలె మంద తనుబాసి యెదమార్కొనెడు మాయ
విడనాడక౯ నిబ్బరము తెన్నెఱిఁగి నీరజజలాశయము నించు విధమం
టక ప్రపంచం బబ్బునెడ తోరణలయందు గల యాకువలె నాడియ
డియాసల నడంచన౯ దబ్బరల మాను నిజతాపసికి విశ్వము ముదంబ
గు తమంగళమహా శ్రీ శ్రీ శ్రీ

గద్య

ఇది శ్రీమైస్సామిక ఖాదరియా గోత్ర పవిత్ర మదీన్ కబీర్ గురువంశ
పయః పారావార రాకాసుధాకర మహర్షి మొహియద్దీన్ బాద్షా చా
న్బియాంబికా గర్భశుక్తి ముక్తాఫలచతుర్విధ సంస్కృతాంధ్రనా
నాపాశ్చాత్యపారసీకాంగ్లభాషా కూలంకష మహాపండిత
కవి మాలవీబిరుదాంకితశతాధిక కావ్యవిరచిత శతావధా
నాదికళా నిపుణాఖిల భారత శాసన మహాసభా
సభ్యాధ్యాత్మిక విద్యాపీఠాచార్య ఉమర్
అలీషాకవి కృత సూఫీవేదాంతదర్శ
మహాసంహిత యను నుపనిష
ద్రూపయోగశాస్త్రము
సంపూర్ణము.